నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 17 మార్చి 2023



ఏరియా ఆసుపత్రికి కుర్చీల వితరణ

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి డయాలసిస్ రోగుల సహాయకుల కోసం మండల పరిధిలోని రామక్కపేటకు చెందిన నవీన్ అనే హెూటల్ నిర్వాహకుడు ఆరు కుర్చీలను వితరణ చేశారు. పేదలకు విశేష సేవలందిస్తున్న దుబ్బాక ఏరియా ఆసుపత్రి అభివృద్ధిలో దాతలు ముందుకు రావాలన్నారు. డయాలిసిస్ సెంటర్ కు కుర్చీలను అందించిన దాత నవీన్ ను సూపరిండెంట్ డా.హేమరాజ్ సింగ్ అభినందించారు.

ఎంపీటీసీ వాఖ్యలపై సర్పంచ్ ఆగ్రహం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద మూత్రశాలలు లేవని గురువారం సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ కొలిపాక రాజు చేసిన వ్యాఖ్యలపై సర్పంచ్ పెంటమీద శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు వేదిక వద్ద మూత్రశాలల నిర్మాణం తను చేపట్టలేదని.. సీఎం కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు శిభిరంలో ఎంపీటీసీ కంటి పరీక్షలు చెయించుకుని పరిశీలించాలని సర్పంచ్ శ్రీనివాస్ సూచించారు.గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద నిర్మించిన మూత్రశాలలకు గత రెండేండ్లుగా బిల్లు రావడం లేదని సర్పంచ్ అసహనం వ్యక్తం చేశారు.

రాజగోపాల్‌పేటలో స్వశక్తి అభియాన్

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం రాజగోపాల్ పెట్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి ఆధ్వర్యంలో బూత్ స్వశక్తికరణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బూత్ కమిటీ, ఓటర్ లిస్ట్ చెక్ చేసి ప్రముక్ లను నియమించారు. గ్రామాల్లో బూత్ లను బలోపేతం చేయడం కోసం కార్యకర్తలకు క్రియాశీలంగా బాధ్యతలు అప్పగించారు. మెజారిటి ఓట్లు సాధించుటకు తమ వంతుగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందరం నారాయణ,కుందేళ్ళ సత్యం, సయ్యద్ రమేష్,జి. రమేష్,నర్సింలు,రాంచంద్రం,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలకు ఉద్యోగ భద్రత కరువు

- సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పనులతో బండచాకిరీ
- పెండింగ్‌లో ఎస్‌హెచ్‌జీ సభ్యుల సమస్యలు
- సమస్యల పరిష్కారం కోసం మూడు రోజుల సమ్మె
- రెండు రోజులు వీఓఏలు, 18న మహిళా సంఘాలతో కలిసి పోరాటం
- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరా క్రాంతి పథంలో పని చేస్తున్న వీఓఏలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలకు దిక్కులేదు. ఏళ్ల తరబడిగా ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ పేరిట బండ చాకిరీ చేయిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరవేసే పనులు చేస్తున్నా కనీస వేతనాలకు నోచుకోవడంలేదు. వేతనం పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏళ్లు గడిచినా ఆచరణకు నోచుకోలేదు. వీఓఏలు తమ సమస్యల పరిష్కారంతో పాటు ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన రుణాలు, సదుపాయల సాధన కోసం మూడు రోజుల సమ్మె పోరాటానికి దిగారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద, నిరుపేద మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడం కోసం కృషి చేస్తున్న వీఓఏల సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో సెర్ప్‌లో పనిచేస్తున్న వీఓఏలు పోరాట బాట పట్టారు. తమ పనిని గుర్తించి పర్మినెంట్ చేయాలనే డిమాండ్‌తో పాటు కనీస వేతనాల అమలు, బీమా సదుపాయం, ఆన్‌లైన్ పని విధానం రద్దు వంటి ప్రధాన డిమాండ్లతో మూడు రోజుల వరుస సమ్మె పోరాటానికి దిగారు. సంగారెడ్డి జిల్లాలో 19795 స్వయం సహాయ సంఘాలున్నాయి. వీటిల్లో 19.10 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ జిల్లాలో 570 మంది వీఓఏలు పనిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 18242 సంఘాల్లో 18.56 మంది మహిళలున్నారు. 530 మంది వీఓఏలున్నారు. మెదక్ జిల్లాలో 12400 స్వయం సహాయక సంఘాలుండగా వాటిల్లో 12.90 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఈ జిల్లాలో కూడా 420 మంది వీఓఏలు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17965 మంది వీఓఏలు సెర్ప్ కింద పనిచేస్తున్నారు.

బండ చాకిరి...అరకొర జీతం

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 5437 స్వయం సహాయ సంఘాలుండగా వీటిల్లో 50.56 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. జిల్లాలో ఉన్న స్వయం సహాయ సంఘాల పుస్తకాల నిర్వాహణ కోసం వీఓఎలను ప్రభుత్వం నియమిం చింది. రికార్డుల నిర్వాహణతో మొదలైన వీఓఎల పని అంతటితో ఆగకుండా అనేక పనులకు విస్తరించింది. ఆన్‌లైన్ పద్దతిలో ఎన్నో రకాల పనులు చేయిస్తున్నారు. వీవో ట్రాన్స్‌జాక్షన్స్, ఎస్‌హెచ్‌జీ, వీఓఎ అకౌంటింగ్, ఎస్ఆర్ఎల్ఎ, వీపీఆర్‌పీ ఇలా ప్రతిదీ ఆన్‌లైన్ పనులు చేస్తున్నారు. వీటితో పాటు ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే పనులు కూడా వీఓఎల చేత చేయిస్తున్నారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షన్, తడిపొడి చెత్త సేకరణ, హరితహారం, కంటి వెలుగు వంటి పనులు విధిగా చేయాల్సి వస్తుంది. ఎంఎస్ ఆఫీసులకు, బ్యాంకులకు తిరగాల్సి వస్తుంది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనల సందర్భంగా జరిపే సభలకు స్వయం సహాయ సంఘాల మహిళా సభ్యులను తరలించే పనులు కూడా వీఓఎలే చేయాలి. లేదంటే అధికార పార్టీ నాయకుల వత్తిళ్లు, బెదిరింపులు, వేధింపులకు గురికావాల్సి వస్తుందని పలువురు వీఓఎలు ఆవేదన చెందుతున్నారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులుకు అభయహస్తం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం మాదిరే బీమా సదుపాయం కల్పించాలంటున్నారు.

కనీస వేతనాలకు నోచని వైనం

బండ చాకిరి చేస్తున్న వీఓఎలకు కనీస వేతనం అందని ద్రాక్ష అయ్యింది. అనేక రకాల పనులు చేస్తున్న వీఓఎలకు కేవలం రూ.3900 గౌరవ వేతనం మాత్రమే సెర్ప్ నుంచి ఇస్తున్నారు. వీఓఎలకు రూ.10 వేల వేతనం పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రభుత్వం చెప్పి ఏళ్లు గడుస్తున్నా నేటికీ అమలు కాలేదు. కనీస వేతన జీవో ప్రకారం రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని పోరాడుతున్నారు. వేతన పెంపుతో పాటు వీఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలిని డిమాండ్ చేస్తున్నారు. ఆన్‌లైన్ పనుల రద్దు, సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు, యూనిఫాం, మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షల బీమా సదుపాయం, బ్యాంకు వీఎల్ఆర్, శ్రీనిధి వీఎల్ఆర్ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అభయహస్తం డబ్బులు తిరిగి అందరికీ ఇవ్వాలని, ప్రతి గ్రామంలో సంఘానికి స్వంత భవనం నిర్మించాలని కోరుతున్నారు.

3 రోజుల సమ్మె పోరాటం



వీఓఏల సమస్యల్ని పరిష్కరించాలని మూడు రోజుల పాటు సమ్మె పోరాటం చేపట్టాం. ఈ నెల 16న కలెక్టరేట్ ఎదుట టోకెన్ సమ్మె చేశాం. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమం నిర్వహించి పోరాడుతాం. శనివారం వీఓఎలతో పాటు స్వయం సహాయ సంఘాల సభ్యులతో కలిసి కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా కార్యక్రమం చేపడతాం. 10 ప్రధాన డిమాండ్లతో ఈ పోరాటం జరుగుతుంది. వీఓఎలతో పాటు ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఐక్యంగా ఈ పోరాటాన్ని ముందుకు తీసుకుపోతున్నాం. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. లేని ఎడల రాబోయే కాలంలో మరింత ఉదృతమైన పోరాటాలు చేస్తాం.

– అనిత, ఐకేపీ వీఓఎల ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) జిల్లా సహాయ కార్యదర్శి



డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

నవ తెలంగాణ - సిద్దిపేట

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లో 2022-23 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ 5వ సెమిస్టర్ చదువుతూ, పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులకు ఈ నెల 18 నుండి 24 వరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తామని రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ భవాని తెలిపారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తమ హాల్టికెట్లను ఆన్ లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని హాజరుకావాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష హాల్లోకి అనుమతించబడువని తెలిపారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన



నవ తెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా సిద్దిపేట మున్సిపాలిటీని సందర్శించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సువర్ణాదేవి మాట్లాడుతూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతారాములు సలహా మేరకు విద్యార్థినిలు సిద్దిపేట మున్సిపాలిటీని సందర్శించి, పురపాలక సంఘం నిర్వహణ, వనరుల వినియోగం, మొదలైన అంశాల గురించి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛబడి, మున్సిపల్ ఆదాయ వ్యయాలు, పరిపాలన, తడి పొడి చెత్త సేకరణను విద్యార్థులకు వివరించారు. క్షేత్ర పర్యటనకు వెళ్ళిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అభినందించారు.

వధువుకు పుస్తెమట్టెలు అందజేత



నవతెలంగాణ జగదేవపూర్

మండలం పరిదిలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన నర్సొల్ల మంజుల రాములు దంపతుల కూతురు అనూష వివాహానికి గ్రామ సర్పంచ్ శ్రీ రావికంటి చెంద్రశేఖర్ గురువారం హాజరై పుస్తె మట్టెలు అందజేశారు. కార్యక్రమంలో కుర్మా సంఘము పెద్దమనిషి మల్లయ్యరైతు కమిటీ అధ్యక్షుడు బిక్షపతి, పిఏసీఎస్ డైరెక్టర్ వెంకటేష్,వార్డు సభ్యులు, నర్సొల్ల రాములు, బాలమణి, ఆంజనేయులు కనకయ్య కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దొడ్డి మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సొల్ల స్వామి, ఎర్రోళ్ల నరేష్ ఉన్నారు.

రేణుక, కల్యాణి, పీఎంఆర్ గార్డెన్స్ సీజ్



నవతెలంగాణ-చేర్యాల

ట్రేడ్ లైసెన్సులు లేకుండా వ్యాపారాలు, ఫంక్షన్ హాల్‌లు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేర్యాల మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్రకుమార్ అన్నారు. గురువారం చేర్యాల పట్టణంలోని ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడుస్తున్న రేణుక, కల్యాణి, పీఎంఆర్ ఫంక్షన్ హాల్ లను మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఫంక్షన్ హాళ్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ట్రేడ్ లైసెన్సులు తీసుకోకుండా చట్ట విరుద్ధంగా వ్యాపారాలు కొనసాగించినా ఫంక్షన్ హాల్ లు నడిపినా మున్సిపల్ చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు వెంటనే లైసెన్స్ పొంది వ్యాపారాలు నడపాలని సూచించారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



నవతెలంగాణ-గజ్వేల్

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని బయ్యారం గ్రామ సర్పంచ్, సిద్దిపేట జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీ మద్దూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, బయ్యారం గ్రామానికి చెందిన 1.పంగ నవీన్, 2.నుచ్చు రాజేశ్వరి గార్లు కొన్ని రోజుల క్రితం అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో అధికంగా డబ్బులు ఖర్చు కాగా సీఎం సహాయనిది దరఖాస్తు చేసుకున్నారు వారికీ మంజురైన చెక్కును తన స్వగృహంలో తన చేతుల మీదుగా చెక్కులను బాధితులకు అందజేశారు రాష్ట్రంలో వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయనిది వరంగా మారిందన్నారు. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిది కార్యక్రమలు చేపట్టలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ అని అన్నారు. సీనియర్ నాయకులు దిలాల్పూర్ సర్పంచ్ దయాకర్ రెడ్డి, మండల బీఆర్ఎస్వీ అధ్యక్షులు పంగ మోహన్ బాబు పాల్గొన్నారు.

అమరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు
- చుక్క నర్సయ్య స్మారకార్థం స్కాలర్‌షిప్ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

అమర వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దామిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు చుక్క నర్సయ్య 9వ వర్థంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చుక్క రాములు హాజరై.. చుక్క నరసయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం పార్టీ పూర్తికాలం గల కార్యకర్తల ఇద్దరి పిల్లలకు చుక్క నర్సయ్య మెమోరియల్ స్కాలర్ షిప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట ప్రభావంతో భూస్వామ్య వ్యవస్థ అంతమొందిందన్నారు. ఈ పోరాట స్ఫూర్తికి చుక్క నర్సయ్య ఆకర్షితులై ప్రజల కోసం అనేక పోరాటాల్లో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆయన చూపిన ఆదర్శాలు, పోరాట తెగువను అందుకొని తనతోపాటు అనేకమంది కమ్యూనిస్టు ఉద్యమంలో నిలిచారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాలిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రమ, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, కార్యదర్శి వర్గ సభ్యులు బి.మల్లేశం, కే.రాజయ్య, ఏ.మాణిక్యం, సాయిలు నాయకులు నరసింహులు, యాదవ రెడ్డి, యాదగిరి, విద్యాసాగర్, చిరంజీవి, అశోక్, బాగా రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ వద్ద ధర్నా
- పాల్గొన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ.రమ



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఐకెపి వీవోఏల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ. రమ పాల్గొని మాట్లాడారు. ఐకేపీ వివోఏలతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటున్నదన్నారు. వారికి చాలీచాలని రూ.3900లను వేతనంగా ఇస్తూ.. 39 రకాల పనులను చేయించుకుంటున్నదన్నారు. వారికి కనీస వేతనం ఇవ్వకుండా, ఇన్సూరెన్స్ సౌకర్యం, కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడుతున్నదన్నారు. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా దాటవేసే ధోరణి ప్రదర్శిస్తున్నదని.. అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగినట్టు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీవోఏలకు వెంటనే రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగి గా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆన్లైన్ పనులు రద్దు చేయాలని కోరారు. వీఓఏలు అందరికీ యూనిఫామ్ ఇవ్వాలని, గ్రేడింగ్ విధానం రద్దు చేసి వివోఏల వ్యక్తిగత ఖాతాకి నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం చెల్లించాలని.. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల పావలా వడ్డీ ఇవ్వాలన్నారు. అభయ హస్తం డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో నిరావధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నగేష్, సీఐటీయూ జి. సాయిలు సంఘం జిల్లా కార్యదర్శి ముస్తఫా మల్లయ్య, అనిత, నరేందర్, మాధవి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

నేను హుస్నాబాద్ ప్రాంత బిడ్డనే..

ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన నేను హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత బిడ్డనేనని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర కన్వెన్షన్ హాల్ లో హుస్నాబాద్ మండల స్థాయి బీఆర్ఎస్ విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం పై కనీస అవగాహన లేని ప్రతిపక్ష నాయకులు హుస్నాబాద్ ప్రాంతంలో ఉండడం దురదృష్టకరమన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ముంపు బాధితులను ప్రతిపక్షాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఎంతమంది ప్రాజెక్టును అడ్డుకుందామనుకున్నా, గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి నీళ్లు నింపుతామన్నారు. ఈ నెల 20న చేపట్టే మంత్రి కేటీఆర్ సభను పార్టీ కార్యకర్తలు , అభిమానులు ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీ లకవత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతి రెడ్డి, సర్పంచుల పోర మండల అధ్యక్షుడు గంగం మదన్ మోహన్ రెడ్డి, క్రాంతి కుమార్, సర్పంచ్ లు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డిని పదవి నుంచి తొలగించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవ తెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని పదవి నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నాపత్రం లీకేజికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వహించిన టీఎస్పీఎస్ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని పదవి నుంచి తొలగించాలన్నారు. ఈ పేపర్ లీకేజీల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి, నిందితుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల, ఎంపీల, మంత్రుల ఇండ్లు ముట్టడిస్తామని, అలాగే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్, ఆమదాల రంజిత్ రెడ్డి, సహాయ కార్యదర్శులు కర్రోల్ల నవీన్, చెప్యాల సంతోష్, నాయకులు ఉమర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా భగీరథ నీరందించాలి



నవతెలంగాణ-బెజ్జంకి


ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లోని ప్రజలు తాగునీటి సమస్య ఎదురవుతోందని తన దృష్టికి రావడంతో రానున్న ఎండకాలం దృష్ట్యా మండలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించి ముందస్తుగా భగీరథ నీరందించాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నిర్మల అద్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడారు. మండలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు 80 శాతం నిర్మాణ దశలో ఉన్నాయని, మిగతా పనులను 3 నెలల కాలంలో పూర్తి చేసుకునేలా సిద్ధమవ్వాలని అన్నారు. నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరవ్వగా మండలానికి 500 ఇండ్లను కేటాయిస్తామని సూచించారు.సీఎం కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు శిభిరాలు ప్రజలకు ఉపయోగపడుతోందని స్థానిక ప్రజాప్రతినిధులు నిఖచ్చితంగా సహకారమందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు బేషజాలకు వేళ్లకుండా సమన్వయంతో మండలాభివృద్ధిలో భాగాస్వాములవ్వాలని తెలిపారు. జెడ్పీటీసీ కనగండ్ల కవిత,ఏఎంసీ చైర్మన్ రాజయ్య, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు,అయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, అధికారులు హాజరయ్యారు.

ఏరియా ఆసుపత్రికి బాడీ ఫ్రీజర్ వితరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి మాజీ ఎంపీపీ జీవుల నాయక్ బాడీ ఫ్రీజర్‌ను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల అవసరాల కోసం జీవుల నాయక్ ఫ్రీజర్‌ను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం మాతాశిశు ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్మెన్ రుబీనా నజీబ్, పీర్లతాండా సర్పంచ్ రాజేష్ చౌహాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకట లక్ష్మీ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 17 మార్చి 2023

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీ.సీ కాలనీలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులతో కలిసి గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సొంత నిధులను వెచ్చించి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమంత్‌రెడ్డి, ఆనంద్ కృష్ణరెడ్డి, వార్డ్ కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, భరత్ చారీ, వెంకటయ్య, సత్యనారాయణ, వెంకట్, భాను చారీ, శ్రీనివాస్ చారీ, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తదతరులు పాల్గొన్నారు.



వక్ఫ్‌బోర్డ్ స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్



ఖేడ్ మున్సిపాలిటీలోని ముకేరి పీర్ దర్గా వద్ద గల వక్ఫ్‌బోర్డ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ముస్లిం సోదరులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని గురువారం కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందించి.. అధికారులకు ఆదేశించి హక్కుదారులకే స్థలం దక్కేలా చూస్తామన్నారు. జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్మెన్ రూబీనా నజీబ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-జోగిపేట

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజ్‌ని నిరసిస్తూ అందోలు నియోజకవర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం జోగిపేట హనుమాన్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అల్లకల్లోలానికి గురి చేస్తున్నారన్నారు. మర్డర్లు, పేపర్ లీకులు, లిక్కర్ స్కాంలు ఎన్ని జరిగినా ముఖ్యమంత్రి నోరు మెదపడం లేదన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్రంలో అభివృద్ధి బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సయ్య సాయి, ప్రధాన కార్య దర్శి సుమన్, మండల అధ్యక్షులు శివచందర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సాయినాథ్, బీజేవైఎం చౌటకూర్ అధ్యక్షులు ప్రవీణ్, పుల్కల్ బీజేవైఎం అధ్యక్షులు కార్తీక్, నాయకులు రవికిరణ్, కార్తీక్, అజిత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ సిద్ధలింగ ప్రసాద్‌కు సన్మానం

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ ఉల్లిగడ్డ సిద్ధలింగ ప్రసాద్‌ను గంగ్వార్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గంగ్వార్ బలరాం రెడి, బీజేపీ న్యాల్‌కల్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్‌లు శాలువాతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యలపైన వార్తలు ప్రచురిస్తూ.. వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాడన్నారు. అనునిత్యం ప్రజల పక్షం నిలబడుతూ ఆయన చేస్తున్న సేవలకు గానూ ఈ సన్మానం చేసినట్టు తెలిపారు. ఇకముందు కూడా మంచి మంచి వార్తలు రాస్తూ.. మండలంలో ప్రజల గొంతుక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వడ్డి ఓంకార్ యాదవ్, విశ్వనాథ్‌లు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-సదాశివపేట

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మండల పరిధిలోని నిజాంపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ విజయ్‌కుమార్‌కు సదాశివపేట ప్రింట్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అసోషియేషన్ అధ్యక్షుడు నల్ల వెంకటేశం గౌడ్ గురువారం విజయ్ కుమార్‌ను ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించి సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి వెన్నుదన్నుగా, ఆపదలో ఆదుకోవడానికి అసోసియేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. త్వరలో జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక, ఆరోగ్య భద్రతకు ఇన్సూరెన్స్ బీమా సౌకర్యాలు లాంటి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయనతోపాటు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విశ్వనాథం బషీర్, శేఖర్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల కోఆర్డినేటర్ పదవికి శేఖర్ రాజీనామా

నవతెలంగాణ- కొండాపూర్



బహుజన సమాజ్ పార్టీ కొండాపూర్ మండల కోఆర్డినేటర్ శేఖర్.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాల మేరకు మండల కమిటీ నాయకులు పనిచేయట్లేదని.. నామమాత్రంగా కండువాలు వేసుకొని తిరగడం జరుగుతున్నదన్నారు. ఏ ఒక్కరు కూడా ప్రతిష్టంగా పార్టీ ఆదేశాల మేరకు పని చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తెలుసుకోకుండా ఉండడం నచ్చకపోవడం ఓ కారణం అయితే పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జి వినోద్ కుమార్ పార్టీని బలోపేతం చేసే పనిలో చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని.. ఏ మండలంలో కూడా గ్రామస్థాయి కమిటీలు నేటి వరకు పూర్తికాకపోవడం తన రాజీనామాకు మరో కారణమన్నారు. కొన్ని రోజుల్లోనే రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి అన్ని విషయాలు మాట్లాడుతానన్నారు. పార్టీలో ఉన్నా.. లేకున్నా.. అంబేద్కర్, కాన్సిరాం, పూలే జగ్జీవన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సిద్ధాంతాల మేరకు పనిచేస్తానన్నారు.

చర్చ్ పాస్టర్లకు దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి నియోజకవర్గంలో గల పాస్టర్స్ అసోసియేషన్ వారికి, పాస్టర్లకు బీజేపీ రాష్ట్ర నాయకులు కల్లపల్లి శివరాజ్ పాటిల్, సినిమా హీరో కార్తీక్‌లు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా తాను పనిచేస్తున్నట్టు తెలిపారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండగలకు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి క్రిస్మస్ పండక్కి పాస్టర్లకు బట్టల పంపిణీ కార్యక్రమం అలాగే ప్రతీ చర్చికి కేక్ అందిస్తూ ఉంటానని అన్నారు. పాస్టర్లు వారి దీవెనలు తనకు అందించడం సంతోషంగా ఉందన్నారు. సారా కృష్ణ, బీజేపీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, అసెంబ్లీ కో కన్వీనర్ అంబాదాస్, సదాశివపేట బిజెపి మండల అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, శ్రీకాంత్, మోహన్, బీజేవైఎం మండల అధ్యక్షులు అంజి, సదాశివపేట, సంగారెడ్డి మండలానికి సంబంధించిన పాస్టర్లు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణం గంజి మైదాన్/సోమవారం మార్కెట్ వెనకాల గల మహబూబ్‌సాగర్ చెరువులో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం గురువారం లభ్యమైంది. పట్టణ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డికి చెందిన మొహమ్మద్ హాజి నల్సాబ్ గురువారం మధ్యాహ్నం మహబూబ్ సాగర్ చెరువు వద్దకు కాలకృత్యాలకు వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడ దుర్వాసన వెదజల్లుతున్న ఓ మృతదేహం కనిపించగా డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని బయటికి తీశారు. కాగా చనిపోయిందని ఓ మహిళ అని.. ఆమె వయస్సు సుమారు 25 నుంచి 30 ఏండ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతురాలి ఒంటిపై తెలుపు రంగు లెగ్గిన్, మెరున్ కలర్ టాప్ ఉన్నదన్నారు. శరీరం కుళ్ళి పోయి, మొహం గుర్తుపట్టలేనంతగా పురుగులు పట్టి ఉన్నదన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చంపి కాళ్ళు, చేతులు, మెడ మూడు ఒకే దగ్గర కట్టి గొనె సంచిలో చుట్టి ఈ చెరువులో పడవేసినట్టు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని.. ఆచూకీ తెలిసిన వారు సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ 08455-276333, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712656718లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రైతు గుండెపై వడగండ్లు

- జిల్లాలో అకస్మాత్తు వర్షాలు, వడగండ్లు
- పూత దశలో ఉన్న పంటలు దెబ్బతిన్నాయని రైతుల ఆందోళన



నవతెలంగాణ-కోహీర్, జహీరాబాద్, పుల్కల్, న్యాల్కల్

ఒక్కసారిగా మారుతున్న వాతావరణ పరిస్థితులు రైతులను తీవ్ర నష్టాలోకి నెట్టేస్తున్నాయి. మొన్నటి వరకు విపరీతమైన ఎండలతో చాలా వరకు పంటలు నీటి ఎద్దడికి గురై ఎండిపోయాయి. కాగా గురువారం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చి.. వడగండ్ల వాన పడడంతో రైతుల్లో భయాందోళన మొదలైంది. చిన్న సైజు రాయి పరిమాణంలో ఉన్న వడగండ్లు ఏకధాటిగా పడడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నీళ్ల లేక మొన్నటిదాకా పంటలు ఎండిపోగా.. మిగిలిన పంట నేడు వడగండ్ల ధాటికి చాలా వరకు దెబ్బతిన్నదని కన్నీటిపర్యంతమవుతున్నాడు.

సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, మొగుడంపల్లి, ఝరాసంగం, కోహీర్, న్యాల్కల్, పుల్కల్, జోగిపేట తదితర మండలాల్లో గురువారం వర్షం దంచికొట్టింది. కోహీర్ తోపాటు ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో విపరీతమైన వడగండ్ల వాన కురిసింది. పలుచోట్ల తీవ్రమైన ఈదురు గాలులు రావడంతో పంటలు నేలకొరిగాయి. అయితే ప్రస్తుతం పంటలన్నీ పూత దశలో ఉన్నాయని.. ఈ వర్షం ధాటికి అవి తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుల్కల్ ఉమ్మడి మండలంలో ఈ యాసంగికి సంబంధించి.. సుమారు 25 వేల ఎకరాలలో వరి, ఐదువేల ఎకరాల్లో మొక్కజొన్న, 6000 ఎకరాల్లో జొన్న పంట, 2000 ఎకరాల్లో కూరగాయల పంటలను రైతులు సాగు చేశారు. అయితే ఈ పంటలన్నీ ప్రస్తుతం పూత దశలో ఉన్నాయి. ఈ అకాల వర్షంతో పూత రాలిపోవడమే కాకుండా పంటలు సైతం నేలకు ఒరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెడితే.. ప్రకృతి ప్రకోపానికి పంట మొత్తం దెబ్బతిన్నదని లబోదిబోమంటున్నారు. అంతేకాకుండా మామిడి పంటలకు ఇది పూత దశ కావడంతో.. ఈ వర్షాలకు పూత మొత్తం రాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇదిలా ఉండగా.. మంచి ధరలేక పోవడంతో గత వర్షాకాలానికి సంబంధించిన పత్తి పంటను ఇప్పటికీ రైతులు ఇండ్లల్లోనే పెట్టుకున్నారు. ఈ వర్షాలకు ఆ పత్తి కూడా దెబ్బతినే ప్రమాదమున్నదని రైతులు వాపోతు న్నారు. అటు పంటలు సరిగ్గా పండక.. ఇటు పండిన పంట కు ధర దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. న్యాల్‌కల్ మండలకేంద్రంతోపాటు ముంగి, చాల్కి, మామిడ్గి, రేజిం తల్, గంగ్వార్, రాఘవపూర్ గ్రామాల్లో మధ్యాహ్నం ఒక్కసారిగా ఈదురుగాలు, ఉరుములు మెరుపులతో వర్షం కురిసి ంది. దీంతో జొన్న, కూరగాయలు, మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.







నేషనల్ ప్రేయర్ డేను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఏప్రిల్ 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగబోయే నేషనల్ ప్రేయర్ డేను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. సంగారెడ్డి క్రైస్తవ సంఘం జిల్లా అధ్యక్షులు సంగెం. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సంగారెడ్డి రాక్ చర్చ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో గల పాస్టర్లు, సంఘాలు మరియు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని ప్రేయర్ డేను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ చైర్మెన్, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు చింత ప్రభాకర్ అనారోగ్యంతో ఉన్నందున.. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ప్రేయర్ డే పోస్టర్‌ను విడుదల చేసారు.పాస్టర్ యేసుపాల్, సత్యపాల్, జాన్ భాస్కర్, భాస్కర్, ప్రభు, వంశీవర్ధన్, విజయ్ కుమార్, జాన్, అమృత రాజ్, షాలేంరాజ్ మరియు జిల్లా పాస్టర్లు పాల్గొన్నారు.

మైనార్టీల అభ్యున్నతికి పెద్దపీట



నవతెలంగాణ-పటాన్‌చెరు

మైనార్టీల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని రూపొందించిన క్యాలెండర్ ను గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజులపాటు కఠి నంగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్ర మాసం రంజాన్ అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తరపున నిరుపేద ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకునేందుకు ప్రతి సంవత్సరం నూతన వస్త్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో నూతన మసీదులు, ఈద్గాలు, ఆశిర్ఖానాలు నిర్మించేందుకు సంపూర్ణ సహ కారం అందిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-కల్హేర్



మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రాలైన కల్హేర్, సిర్గాపూర్ లలోని రైతు వేదికల్లో గురువారం ఏర్పాటు చేసిన 'మహిళలకు సున్నా(జీరో) వడ్డీ రుణాల పంపిణీ' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాల్గొని కల్హేర్ మండలంలోని 490 స్వయం సహాయక బృందాలకు గ్రూపులకుగాను రూ.1,22,30,000 చెక్కును, సిర్గాపూర్ మండలంలోని 388 స్వయం సహాయక బృందాల మహిళలకు రూ.80,53,000 చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాటాడుతూ.. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం సున్నా వడ్డీ రుణా లను అందజేస్తున్నదన్నారు. ఈ అవకాశాన్ని మహిళల ందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఆత్మ చైర్మన్ రమావత్ రాంసింగ్, జిల్లా కోఆ ప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మండలాల ఎంపీపీలు జార మహిపాల్‌రెడ్డి, గుర్రపు సుశీలా అంజయ్య, జెడ్పీటీసీలు నర సింహారెడ్డి, రాఘవ రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మాధ వరావు, మండల రైతు సమన్వయ అధ్యక్షులు దుర్గా రెడ్డి, కృష్ణ మూర్తి,పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దొంగల అరెస్టు

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మహిళల మెడల నుండి గొలుసులను తెంచుకెళ్లిన దుండగులను పట్టుకొని కోర్టులో హాజరు పరిచినట్టు జహీరాబాద్ డీఎస్పీ రఘు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు చెందిన విజయ్‌రావు (19), సుభాష్‌రావు(19)లు డిగ్రీ చదువుతున్నారు. కాగా వారు జల్సాలకు అలవాటు పడి కర్ణాటక, తెలంగాణలో దొంగతనాలు చేస్తుండేవారు. షైన్ ద్విచక్రవాహనంపై తిరుగుతూ జహీరాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మహిళల మెడలో నుంచి గొలుసు లను అపహరిస్తున్నారు. అయితే కొన్ని రోజుల క్రితమే కర్ణాటక జైలు నుంచి విడుదలైన ఈ యువకులు గురువారం అల్లాన పరిశ్రమ బైపాస్ రోడ్డు నుంచి జహీరాబాద్ పట్టణానికి వస్తుండగా.. వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో వారు నేరాలను అంగీకరించారు. ఈ విలేకర్ల సమావేశంలో సిఐ తోట భూపతి, ఎస్సై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాల అమలు



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 127 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అమలు చేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 127 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 27 లక్షల రూపాయల చెక్కులను స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటిసారిగా నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అందిస్తున్నామన్నారు. ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ సప్న శ్రీనివాస్, తహసిల్దార్ పరమేశం, ఎంపిడిఓ బన్సీలాల్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్వదేశీ సాంకేతికతే భారత్ లక్ష్యం



నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశీయంగా రూపొందించి, అభివృద్ధి చేసి, తయారు చేసే సొంత సాంకేతికతను సాధించే లక్ష్యంతో మనదేశం ముందుకు సాగుతోందని రక్షణ రంగ పరిశోధనా సంస్థ (డీఆర్డీవో) శాస్త్రవేత్త రాజేష్ ఎస్. కర్వాండే అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లో గురువారం 'హవానా - 2.0' పేరిట నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ అంతర్ కళాశాల సాంకేతికోత్సవ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యా ర్థులకు ఏవైనా వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలు ఉండి, వాటికి నిధులు అవసరమైతే డీఆర్డీవోను సంప్రది ంచాలని వర్ధమాన ఇంజనీర్లకు సూచించారు. 6 డీవోఎఫ్ నమూనా ఆధారిత మ్యాట్ ల్యాబ్ అభివృద్ధికి గీతం విద్యా ర్థులు సహకరించారని చెబుతూ, ఈ సందర్భంగా వారిని డీఆర్డీవో శాస్త్ర వేత్త ప్రశంసించారు.నూతన సాంకేతికతలు నేర్చుకోవడానికి హవానా ఓ అద్భుత అవకాశంగా స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కరుణాకర్,బి అభివర్ణించారు. మంచి ప్రతి చోటా ఉందని, విద్యార్థులు దానిని అలవరచుకోవాలని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఉద్బోధించారు. ఈఈసీఈ విభాగం గురించి, వారు సాధించిన విజయాల గురిం చి ఆ విభాగాధిపతి ప్రొఫెసర్ మాధవి తాతినేని వివరిం చారు. కార్యక్రమ సమన్వయ కర్తలు ఎం.నరేష్ కుమార్, డాక్టర్ డి.అనిత, ఎం.ప్రవీణ్ లతో పాటు జి-ఎలక్ట్రా అధ్యక్షుడు ఎం.ప్రవీణ్ తదితరులు కూడా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఆ తరువాత తెలుగు టెక్ టట్స్‌కు చెందిన సయ్యద్ హఫీజ్, వాసు టెక్ ఓల్స్ చెందిన వాసు గడ్డం తదితరులు విద్యార్థులతో విడివిడిగా ముఖా ముఖి నిర్వహించారు. జంట నగరాలలోని వివిధ ఇంజనీ రింగ్ కళాశాలలకు చెందిన దాదాపు 20 సాంకేతిక నమూ నాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పలువురు విద్యా ర్థులు సాంకేతిక పత్ర సమర్పణ చేశారు. నేడు కూడా ఈ కార్యక్రమం కొనసాగనుంది.

అధికారుల సూచనలతో సాగులో అధిక లాభాలు



నవతెలంగాణ-జహీరాబాద్

వ్యవసాయ అధికారుల సూచనలతో పంటలు పండించిన రైతులు అధిక లాభాలను సాధిస్తున్నారని శాస్త్రవేత్త సరిత అన్నారు. జహీరాబాద్ మండలంలోని రంజోల్‌లో వ్యవసాయ శాఖ ఏరువాక కేంద్రం సంగారెడ్డి వారి సహకారంతో సాగు చేయించిన తెల్ల కుసుమ, జొన్న పంటలను ఆమె గురువారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఝరాసంగం మండలం మాచునూర్‌లో సాగు చేస్తున్న పుచ్చకాయ ప్రదర్శన క్షేత్రం, బూచినెల్లిలో టమాట ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి పలు యజమాన్య చర్యల గురించి తెలిపారు. ఈ పంట దిగుబడుల అనుసారం ఈ ప్రాంత నేలలు అనుకులమో కాదో తెలుస్తుందనీ తెలిపారు. ఈ దిగుబడుల వివరాలు ఉన్నత అధికారులకు పంపిస్తామని.. వారి సూచనల అనుసారం వచ్చే సీజన్‌లోనూ మిగత రైతులకు ఈ రకం విత్తనాలు అందిస్తామన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, రైతులు రాజ్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఒక పూట సెలవు ప్రకటించాలి

- మే నెలలో టీచర్, ఆయాలకు ఒకేసారి సెలవులు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడి సెంటర్లకు ఒక పూట సెలవు ప్రకటించాలని.. మే నెలలో టీచర్, ఆయాలకు ఒకేసారి సెలవులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో గురువారం అంగన్వాడీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వేసవికాలం ప్రారంభం కావడంతో ప్రభుత్వ పాఠశాలకు ఒకపూట పాఠశాల నడుపుతున్నట్టుగానే.. అంగన్వాడి సెంటర్లకు కూడా ఒకపూట సెలవు ఇవ్వాలన్నారు. మే నెల టీచర్స్, అయాలకు ఒకేసారి సెలవులు ఇవ్వాలన్నారు. అతి చిన్న వయసు పిల్లలతో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలన్నారు. అనేక సెంటర్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని.. అక్కడ సరైన సౌకర్యాలు లేవన్నారు. అంతేకాకుండా గర్భిణీ, బాలింతలు, పిల్లలు ఎండలో సెంటర్‌కు రావడానికి ఇబ్బంది పడుతున్నారని.. కాబట్టి ఇకపూట సెలవు ప్రకటించాలని కోరారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శశికళ, మంగ నాయకులు రజిత, శేకమ్మ, విజయలక్ష్మి, శోభా, అరుణ, ఇందిరా, జమున, కల్పన, కవిత, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో గురువారం మెదక్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్‌గౌడ్, పటాన్చెరువు నియోజకవర్గ హాత్ సే హాత్ జూడో యాత్ర ఇంచార్జ్ కైలాస్ కుమార్, సంగారెడ్డి డీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూర్పు నిర్మల, టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్, పటాన్చెరు నియోజకవర్గం కాట శ్రీనివాస్ గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు స్థానికంగా పెద్దమ్మ గూడెం చౌరస్తా వద్ద గల శివాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ర్యాలీగా సభకు కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. యువకుల బైక్ ర్యాలీ,అట్టహాసంగా కార్యకర్తల కేరింతలు ఉత్సాహంగా హుషారుగా ర్యాలీని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందు నడుస్తూ ర్యాలీలో కార్యకర్తల్లో జోష్ నింపారు. సమావేశానికి హాజరైన ముఖ్య నేతలందరికీ జిన్నారం మండలం కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో సత్కరిస్తూ ఎంపీపీ రవీందర్ గౌడ్, గంగు రమేష్ వడ్డె కృష్ణ దాసరి శ్రీకాంత్ రెడ్డి ల బృందం భారీ స్వాగతాన్ని పలికారు. కాగా రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నేతలందరూ ముక్తకంఠంతో ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సఫానదేవ్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగమ అధ్యక్షురాలు కాటా సుధారాణి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారమ్మల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, జిన్నారం మండలం పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, దాసరి శ్రీకాంత్ రెడ్డి లుఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు రవీందర్ గౌడ్,ఉపాధ్యక్షులు గంగు రమేష్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, జిన్నారం మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మద్ది వీరారెడ్డి, ఎంపిటిసిలు జానాబాయి, భార్గవ్,నరేందర్ రెడ్డి, భాస్కర్, యనగండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మెదక్

శుక్రవారం 17 మార్చి 2023



కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-మెదక్‌టౌన్

మెదక్ పట్టణంలోని 29 వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించి వారికి మందులను, కళ్లద్దాలను ప్రభుత్వం తరఫున అందజేస్తున్నామని అన్నారు.అవసరమైన వారికి కంటి ఆపరేషన్ సైతం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 29 వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ, వైద్య సిబ్బంది మల్కాజి నవీన్, మణికంఠ సంతోషి, క్యాంప్ ఆఫీసర్ దేశాయి పవన్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చండీ హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

మండలంలోని బురుగడ్డలో హనుమాన్ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన చండీ హెూమంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గజస్తంభం కార్యక్రమం నిర్వహించి తైలాభిషేకం కుంకుమార్చన పుష్పార్చన హెూమం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి వరం లాంటిదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణ పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. ఉత్తమ రైతు మహమ్మద్ నగర్ మైపాల్ రెడ్డి శాలువాతో ఎమ్మెల్యే సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, సార రామా గౌడ్, ఉప సర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడ్, మహిపాల్ రెడ్డి, ఎల్లం లబ్ధిదారులు ఉన్నారు.



అందరహిత సమాజం కోసమే కంటి వెలుగు

నవతెలంగాణ-వెల్దుర్తి

అందరహిత సమాజ నిర్మాణం కోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని తీసుకువచ్చారని జెడ్పీటీసీ రమేష్ గౌడ్ అన్నారు. గురువారం మాసాయిపేట మండల పరిధిలోగల నాగసానిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచి పెంటయ్య, ఎంపీటీసీ నవనీత శ్రీనివాస్, డాక్టర్ సౌజన్యలతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ.. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిభిరంలో ఉచితంగా పరీక్షించడమే కాకుండా అవసరమున్న వారికి ఉచితంగా కండ్లద్దాలు, మందులుకూడా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు శ్రీనివాస్, వైద్య సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.



మహిళా దినోత్సవం వారోత్సవాల ముగింపు

నవతెలంగాణ-మెదక్‌టౌన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం మున్సిపల్ చైర్మన్ తోడుపునురి చంద్రపాల్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మహిళలకు అవార్డులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు ఆర్ కె శ్రీనివాస్, కో అప్షన్ మెంబెర్ ఒమర్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు దుర్గాప్రసాద్, ప్రవీణ్ గౌడ్, గోదాల సాయిరాం,మధు, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, సిబ్బంది బట్టి రమేష్, ఆర్షద్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్,అగ్రికల్చర్, ఐఐఐటీ లపై ఉచిత అవగాహన

నవతెలంగాణ-రామాయంపేట

పాలిటెక్నిక్,అగ్రికల్చర్, వెటర్నరీ, ఐఐఐ టి విద్యాభ్యాసం, అనంతరం ఉద్యోగ అవకాశాలపై ఉచిత అవగాహనా కార్యక్రమం ఈ నెల 19న నిర్వహించడం జరుగుతుందని హైదరాబాద్ బీ.ఆర్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ బి.సుదర్శన్ తెలి పారు. 10 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాలిటెక్నిక్, అగ్రికల్చర్, వెటర్నరీ, ఐఐటి బాసర వంటి కోర్సు లకు ఒకే ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగు తుందని గుర్తు చేశారు. కావున పై కోర్సులకు సంబందించిన ప్రతి విషయాన్ని ఈ కార్యక్రమంలో తెలుసుకోవచ్చన్నారు. ప్రస్తుత సంవత్సరం పదో తరగతి చదివే ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈనెల 19 ఆదివారం సాయంత్రం 4 నుండి 6 వరకు ఆ న్లైన్ జూమ్‌లో ఉంటుందన్నారు. మిగతా వివరాలకు 7569503103 నంబరును సంప్రదిచాలన్నారు.



మహిళల ఆర్థికాభివృద్ధికి సీఎం కృషి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సంఘాల ద్వారా పావలా వడ్డీ రుణాలను అందించి ఆదుకుంటున్నట్టు గౌతోజిగూడ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమారులు అన్నారు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజీగూడలో గురువారం సర్పంచ్ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో గ్రామంలోని 12 మహిళా సంఘాలకు రూ.535000 విలువ గల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ప్రతినెలా అసలు, వడ్డీ సొమ్మును సకాలంలో చెల్లించాలన్నారు. సకాలంలో చెలించిన సంఘాలకు ప్రభుత్వం పావలా వడ్డీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీసీ శోభారాణి, సెక్రెటరీ నందిని, వార్డు సభ్యులు పెంటమ్మ భవాని, పద్మ, ఆంజనేయులు, శ్రీనివాస్, సీఏ అశ్విని తదితరులు పాల్గొన్నారు.



సోషల్ టాలెంట్ మండల టాపర్‌గా అలియానాస్

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోషల్ టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మండల్ శ్రీ శంకర హైస్కూల్ నిజాంపేట విద్యార్థిని అలియానాస్ టాపర్‌గా ఎంపికయ్యారు. కాగా అలియానాస్‌ను స్కూల్ ప్రధానోపాధ్యాయులు అజిత్ అభినందించారు.



ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం

నవతెలంగాణ- కొల్చారం

ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతామని కొల్చారం ఏఎస్ఐ తారా సింగ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీహరి అన్నారు. గురువారం కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామ శివారులోని మంజీరా నది నుండి గత రెండు రోజులుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవి శ్రీశైలం, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలి



నవతెలంగాణ-నర్సాపూర్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై.. వివిధ శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానం చేసి మెమొంటోలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని అన్నారు. మహిళలు లేనిదే సృష్టిలేదని.. మహిళలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడే దేవతలు కొలువుంటారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో మహిళల కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహిళా ఒక అమ్మగా ఒక చెల్లిగా ఒక తల్లిగా ఒక భార్యగా అన్ని బాధ్యతలు నిర్వర్తించి త్యాగమూర్తిగా నిలుస్తుందన్నారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి వారిని ప్రోత్సహిస్తుందన్నారు. మహిళల కోసం రాష్ట్రంలో షీ టీం ఏర్పాటుతోపాటు మహిళల రక్షణ కవచం కోసం చట్టాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు చదువుకుంటేనే అభివృద్ధిలో ముందుం టారన్నారు . మహిళలను గౌరవించే విధంగా టీఎన్జీవో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సంగం మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, నర్సాపూర్ టీఎన్జీవో సంఘం అధ్యక్షులు శేషాచారి, కార్యదర్శి రాజేష్, సిడిపిఓ హేమా భార్గవి, అగ్రికల్చర్ ఏడి ఏ సురేఖ, టీఎన్జీవో సంఘం నాయకులు చేన్నయ్య, మహిళా ఉద్యోగులు అన్నపూర్ణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో ఈనెల 25 నాటికి రూ.32కోట్లను ఖర్చు చేయాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్



ఉపాధి హామీ చట్టం కింద రూ.55 కోట్ల ఖర్చు లక్ష్యానికి గాను ఇంతవరకు రూ.23 కోట్లు ఖర్చు చేశామని, మిగతా రూ.32 కోట్లను ఈనెల 25 నాటికి వేగవంతంగా పనులు చేపట్టి ఖర్చు చేయాలని, లేనియెడల నిధులు ల్యాప్స్ అయ్యే ప్రమాదమున్నదని కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులకు సూచించారు. అదనంగా రూ.32 కోట్ల విలువగల సీసీరోడ్లు, మన ఊరు-మన బడికింద పాఠశాలలో కిచెన్ షెడ్‌లు, ప్రహరీ గోడలు, శౌచాలయాల వంటి నిర్మాణాలు చేపట్టి ఖర్చును జెనెరేట్ చేస్తూ ఎఫ్‌టిఓ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వైకుంఠధామాలు, రైతు వేదికలు, తెలంగా ణకు క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు, కూలీలకు ఉపాధి తదితర కార్యక్రమాలపై మండల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాటాడుతూ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 469 గ్రామ పంచాయతీలకుగాను 263 జీ.పిలలో స్మశానవాటికలకు నీటి సౌకర్యం కల్పించామని, 163 స్మశానవాటికల్లో బోర్ వేసి పంప్ సెట్లు బిగించామన్నారు. వాటికి విద్యుత్ కనెక్షన్ కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతీ గ్రామ పంచాయతీలోని నర్సరీలలో వందశాతం జెర్మినేషన్ జరగాలని, కనీసం వంద మంది కి తగ్గకుండా కూలీలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా పరిషద్ సిఈఓ వెంకట శైలేష్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ , పంచాయత్ రాజ్ ఈఈ యుంగధర్, మిషన్ భగీరథ అధికారి కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పనితీరు కనబర్చిన రిసెప్షన్ ఆఫీసర్లకు సన్మానం



నవతెలంగాణ-మెదక్‌రూరల్

తెలంగాణలోని 721 పోలీస్ స్టేషన్లలో 75 మంది బెస్ట్ రిసెప్షన్ ఆఫీసర్లను గుర్తించి వారిని సత్కరించగా.. అందులో జిల్లా నుంచి ముగ్గురు ఎంపికవ్వడం అభినందనీయని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ.. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 2022 సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 75 మంది మెరిటోరియస్ ఉత్తమ పనితీరు కనబరిచిన రిసెప్షన్ ఆఫీసర్‌లను సత్కరిం చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ, రాణి రుద్రమ దేవి ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ పాటు మహేష్ భగవత్ ఐపిఎస్ , అభిలాష బిష్ట్ ఐపిఎస్ సందీప్ శాండిల్య, ఐపిఎస్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సీనియర్ అధికారులు శ్రీ టివిఎస్ రావు, సర్కిల్ హెడ్, శ్రీ వినోద్ గుండే, జోస్ స్టీఫెన్, జోనల్ హెడ్, కార్యక్రమంలో డివైస్ ప్రెసిడెంట్ కె సత్యనారాయణరావు మొదలైన వారు పాల్గొన్నారు. ఎంపికైన వారిలో జిల్లా నుంచి దల్భుకూరి యశోద రేగోడ్ పోలీస్ స్టేషన్, సింగారం రేణుక మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్, పల్లపు కవిత నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ఉన్నారన్నారు.

సర్పంచ్‌ల సమస్యలపై సీఎంతో చర్చిస్తా

నవతెలంగాణ-చిలిపిచేడ్



సర్పంచ్‌ల సమస్యల పై సీఎంతో చర్చిస్తానని.. వారి చేపట్టిన పనులకు త్వరలోనే బిల్లులు అందేలా చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సర్పంచ్‌లకు హామీ ఇచ్చారు. గురువారం మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కాగా సమావేశంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షు రాలు లక్ష్మి దుర్గారెడ్డి, సర్పంచ్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. చిలిపిచేడ్ మండలంలో చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పంచాయతీలో డబ్బులు లేక చెత్త ట్రాక్టర్‌కు డీజిల్ పోయలేక, పంచాయతీ కార్మికులకు జీతాలు లేని ధీనావస్థలో గ్రామాలను నడుపుతున్నామని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇందుకు ఎమ్మెల్యే స్పంది స్తూ.. సర్పంచులు అధైర్యపడొద్దని.. వారికి నేనున్నా అంటూ భరోసానిచ్చారు. ఈ విషయాలను సీఎం కేసీఆర్‌తో చర్చించి.. త్వరలోనే సర్పంచ్‌లకు బిల్లులు అందేలా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా త్వరలోనే మండల కార్యాలయానికి శంకుస్థాపన చేస్తామన్నారు. మన ఊరు మనబడి నిధులతో పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. త్వరలోనే ఎల్లుగుట్ట తండాకు బీటీ రోడ్ మంజూరు వేస్తామని హామీ ఇచ్చారు. తాండాల అభివృద్ధి టీఆరెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. కొన్ని గ్రామాల్లో నిర్మిస్తున్న పంచాయతీ భవనాలను తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు 40 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వినోద, వైస్ ఎంపీపీ విశ్వంబర్ స్వామి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అశోక్ రెడ్డి,ఎంపీటీసీలు సుభాష్ రెడ్డి, మల్లయ్య మల్లమ్మ,సునీత, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు లక్ష్మి దుర్గారెడ్డి, ఆత్మకమిటి డైరెక్టర్ వీరస్వామి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి,మణిక్యారెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా వీల్‌చైర్స్, వాకర్స్, వాకింగ్ స్టిక్స్ పంపిణీ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

పట్టణ ప్రాంతాల్లో ఉండే దవాఖానాలకు వెళ్లలేని నిరుపేదల కోసం హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య సేవలను మందులను అందజేస్తున్నట్టు ఆ సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్ తెలిపారు. గురువారం రోజు తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి, ఇస్లాంపూర్, వెంకటరత్నపూర్ గ్రామాలలో విగార్డ్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో వీల్ ఛైర్స్, వాకర్స్ మరియు వాకింగ్ స్టిక్స్ ను పంపిణీ చేశారు.మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని మారుమూల గ్రామానికి చెందిన వృద్ధులు వైద్య సేవల కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. హెల్పేజ్ ఇండియా సేవా సంస్థ ఈ ఇబ్బందులను గ్రహించి గత మూడేళ్ళుగా తూప్రాన్ పరిధిలో 20 గ్రామాల్లో వైద్య సేవలను కొనసాగిస్తున్నది. తమ ఇబ్బందులను తెలుసుకొని హెల్పేజ్ ఇండియా వారు చేస్తున్న సేవలను గ్రామస్తులు కొనియాడారు.హెల్పేజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారూ ప్రతి వారం తూప్రాన్ మండల ంలోని గ్రామాలను సందర్శిస్తూ.. వృద్ధులకు బిపి ,షుగర్ చెక్ చేసి దానికి సరిపడా మందులు ఇవ్వడం హర్షనీయ ఎమన్నారు. హెల్ప్ ఏజ్ సంస్థ వారు చేస్తున్న సేవలను గుర్తించి వి గార్డ్ ఫౌండేషన్ వాళ్ళు ఆర్థిక సహాయం చేయ డం గర్వకారణమని.. ఈ కంపెనీ స్ఫూర్తితో మరికొన్ని కంపె నీలు ముందుకు రావాలని హెల్ప్‌ఏజ్ ఇండియా సోషల్ ప్రొటెక్టర్ ఆఫీసర్ మహేష్ కోరారు. దాతర్ పల్లి గ్రామ సర్పంచ్ నర్సమ్మ, డాక్టర్ పాల్, ఫార్మసిస్ట్ రమేష్, డ్రైవర్ శ్రీను, కంపెనీ వాలంటీర్లు పాల్గొన్నారు.

శాస్త్రీయమైన విద్యనభ్యసించాలి

నవతెలంగాణ-రామాయంపేట



విద్యార్థులు శాస్త్రీయమైన విద్యను అభ్యసించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జగన్ అన్నారు. ఈనెల 10న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గురువారం తాసిల్దార్ మన్నన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థుల్లోని టాలెంట్‌ను బయటకు తీయడానికి ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మండల స్థాయి టాలెంట్ టెస్టులో మొదటి బహుమతి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని అలోక్య, రెండవ బహుమతి అశ్విని, మూడవ బహుమతి భవ్యశ్రీలు గెలుచుకున్నారు.ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు సంజీవ్, జిల్లా నాయకులు నవీన్ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలి





నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.. పెద్దమ్మ తల్లి దీవెనలు అందరిపై ఉండాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మానేపల్లిలో ముదిరాజ్ సంఘం ద్వారా నెలకొల్పబడిన పెద్దమ్మతల్లి ప్రథమ వార్షికోత్సవంలో జడ్పీ చైర్పర్సన్ హేమలత శేఖర్ గౌడ్, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ వెంకట్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్‌లతో కలిసి ప్రత్యేక హెూమంలో పాల్గొన్నారు. అంతకుముందు మానేపల్లి గ్రామం నుండి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు భాజాభజంత్రీలతో స్వాగత తోరణాల మధ్య ఆహ్వానించారు. వైదిక కార్యక్రమాలు ప్రతాప నారాయణ శర్మ బ్రాహ్మణోత్తములతో కలిసి హెూమాన్ని నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెద్దమ్మ తల్లి కటాక్షం వల్ల మానేపల్లి గ్రామస్తులతోపాటు జిల్లా రాష్ట్రం ఉన్న ప్రజలందరినీ సుభిక్షంగా ఉంచాలని కోరుకున్నామన్నారు. పూజారి ప్రతాప నారాయణ శర్మ మాట్లాడుతూ.. ఉదయం గణపతి పూజ పుణ్య వాచనం, రుత్విక కర్పనం, అఖండ దీప స్థాపన లాంటి పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించినట్టు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మానేపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. తదనంతరం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి.. ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి పాఠశాలకు అందజేసిన బెంచీలను పరిశీలించారు. విద్యార్థులను చదువులు ఎలా సాగుతున్నాయి.. ఉపాధ్యాయులు ఎలా పాఠాలు బోధిస్తున్నారో అడిగి తెలసుకున్నారు. అనంతరం వారిని స్థానిక సర్పంచ్, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డిలు కలిసి శాలువలతో సన్మానించారు.

కాసింపూర్‌తాండాను గ్రామ పంచాయతీగా చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాశీపూర్‌తాండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తాండావాసులు కోరుతున్నారు. తాండాలో దాదాపు 450 వరకు జనాభా ఉన్నదని.. కాబట్టి తమ తాండాను పంచాయతీగా చేయాలన్నారు.ఈ మేరకు మెదక్ జిల్లా కలెక్టర్‌కు కూడా దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. రజాక్‌పల్లి గ్రామపంచాయతీ నుండి వేరు చేసినట్లయితే, తమ పాలన తామే కొనసాగించుకుంటామన్నారు. అప్పుడే తమ తాండాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తాండాలను గ్రామపంచాయతీలుగా చేస్తామని సీఎం గతంలో ఇచ్చిన హామీ మేరకు తమ తాండాను కూడా పంచాయతీగా చేయాలన్నారు. తమ తాండావాసులకు ఏ చిన్నపాటి విషయానికైనా రజాక్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటే దాదాపు 3 కిలోమీటర్ల వరకు కాలినడకన వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ సభలకు హాజరు కావాలన్నా, రేషన్ బియ్యం తెచ్చుకోవాలన్న ఎంతో ఇబ్బందిగా ఉన్నదన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, కలెక్టర్ స్పందించి వెంటనే కాశీపూర్‌తాండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మా పాలన మాకే కావాలి



తెలంగాణ రాష్ట్రంలోని తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకే దక్కింది.. అదేవిధంగా మా కాశీంపూర్ తాండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి. కాసింపూర్‌తాండా అభివృద్ధి చెందాలంటే, మా పాలన మేమే చేసుకుంటామనీ . కాశీపూర్ తాండ జనాభా దాదాపు 450 వరకు ఉంది.. మా జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారు. అదేవిధంగా మా తండాను కూడా గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి.

- ధరావత్ రామచందర్, కాసింపూర్‌తాండా

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-నిజాంపేట



కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కంటి కిరెప్పలా కాపాడుకుంటుందని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు. నిజాంపేట గ్రామానికి చెందిన దండు కనకయ్య, శంకరంపేట్ ఆర్ మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన వీరయ్యగారి ప్రతాప్ రెడ్డి, హవేళిఘనాపూర్ మండలం బ్యాతోల్ గ్రామానికి చెందిన కమ్మరి రమేష్, మెదక్ మండలం మల్కాపూర్ తాండా గ్రామానికి చెందిన దేవసోత్ భాస్కర్ ప్రమాదంలో మృతి చెందారు. వారికి పార్టీ సభ్యత్వం ఉండడంతో గురువారం మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కులను దేవేందర్‌రెడ్డి అందజేశారు. నాలుగు కుటుంబాలకు కలిపి మొత్తంగా రూ.ఎనిమిది లక్షల విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో కలిసి అందజేసినట్టు తెలిపారు. చెక్కుల అందజేసిన దేవేందర్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీ నర్సింలు, నిజాంపేట పార్టీ అధ్యక్షులు సిహెచ్ నాగరాజు, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందె. కొండల్ రెడ్డి, నాయకులు లక్ష్మీ నర్సింలు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.బి.ఏ అధ్యక్షకార్యదర్శులుగా వెంకటరెడ్డి, మల్లేశం

నవతెలంగాణ-రామాయంపేట



వెంకటరెడ్డి



మల్లేశం

రామయంపేట బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బసన్నపల్లి మల్లేశంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్ బి ఏ గౌరవ అధ్యక్షులు రామయంపేట సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో స్థానిక బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో బుధవారం రాత్రి ఈ ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా తోట ప్రవీణ్, కోశాధికారిగా పి శ్రీనివాస్ (వరంగల్ శీను), సంయుక్త కార్యదర్శిగా జీపి స్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న ఆర్బీఐ సభ్యులకు అధ్యక్ష కార్యదర్శులు సి వెంకటరెడ్డి, బసన్నపల్లి మల్లేశంలు కృతజ్ఞతలు తెలిపారు. బ్యాడ్మింటన్ అభివృద్ధితోపాటు సామాజిక సేవపై కూడా దృష్టి సారిస్తామన్నారు. సిఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ అభివృద్ధికి ఆర్‌బిఏ సభ్యు లు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఆటలతో పాటు సామాజిక సేవలకు కూడా తన వంతుగా ఏ సహాయం కావాలన్నా ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఏ సభ్యులు ఎస్ కే అహ్మద్, అల్వాల్ రమేష్, కుంట నరేష్, పూడెం దేవరాజు, మాసుల రామరాజు , సుధాకర్, శ్యామ్, మీసేవ ప్రవీణ్, నర్సింలు, నరేష్, ప్రవీణ్, మూర్తి తదితరులున్నారు.

బెల్ట్ షాపుల నిర్వహణతో అసాంఘిక కార్యక్రమాలు

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మంజుల ఆందోళన



నవతెలంగాణ- కొల్చారం

గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగడంతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతుందని దీంతో ఆందోళన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి బెల్ట్ షాపుల నిర్వహణకు చెక్ పెట్టాలని కోరారు. స్పందించిన ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. త్వరలోనే గ్రామాల్లోని బెల్ట్ షాపులను గుర్తించి వాటిపై దాడులు జరిపి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు, కార్యదర్శులకు గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు తీర్మానం చేశారు. అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తడంతో పలువురు సర్పంచులు ట్రాన్స్కో ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని పరిష్కరించకుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. అంతకుముందు జాతీయస్థాయి ఉత్తమ మహిళ సర్పంచిగా అవార్డు అందుకున్న కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ తిరునగరి గోదావరి ని మండల సర్పంచులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీవో మహిపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బండి సుజాత రమేష్, వీరారెడ్డి, కన్నారం రమేష్, మాధవి శ్రీశైలం, ఉమా రాజా గౌడ్, తిరునగరి గోదావరి, మంజుల ఆయా గ్రామాల ఎంపీటీసీలు ఆరట్ల ఎల్లయ్య, ఉదయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



యోగ మ్యాట్స్ పంపిణీ



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని మంత్రి హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంలో 15 రోజులుగా ఉద్యోగ, ఉపాధ్యాయిని తరుణి మహిళా అసోసియేషన్, వ్యాసమహర్షి యోగా సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత యోగా శిక్షణ శిబిరంలో పాల్గొంటున్న వారికి యోగాసన మ్యాట్లను పంపిణీ చేసినట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ వేమన నేచర్ క్యూర్ హాస్పిటల్ డాక్టర్ మాలతి, టిఆర్ఎస్ నాయకులు కొండం సంపత్ రెడ్డి, పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, కొండం కవిత సంపత్ రెడ్డి, యుటిఎంఎ రాష్ట్ర అధ్యక్షురాలు లక్కీరెడ్డి విజయ శుభాకర్ రెడ్డి, వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, యోగ శిక్షకులు తెలంగాణ యోగా ధ్యాన పరిషత్ బోర్డ్ మెంబర్ తోట సతీష్, యోగా బాధ్యులు ఉమా సురేషన్ రెడ్డి, కళా కిరణ్, స్వప్న, అంజయ్య, చిప్ప ప్రభాకర్, సుషేన హాస్పిటల్ డైరెక్టర్ నారాయరెడ్డి పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

మహిళా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ ముగింపు సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడారు. హుస్నాబాద్ పట్టణానికి చెందిన 356 మహిళా సంఘాలకు ఒక కోటి 67 లక్షల 51 వేల 637 వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్య మహిళ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వివిధ పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయి రెడ్డి రాజా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ రజిని తిరుపతి రెడ్డి, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మున్సిపల్ వైఎస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

18న మైనార్టీ కార్పొరేషన్ లబ్దిదారులకు ఇంటర్వ్యూలు



నవ తెలంగాణ -దుబ్బాక

మున్సిపల్ పరిధిలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు ఈ నెల 18న దుబ్బాక పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల నుండి ఇంటర్వ్యూలు చేయడం జరుగుతుందని, లబ్దిదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకోవాలన్నారు.

భూంపల్లిలో వాహనాల తనిఖీ



నవ తెలంగాణ మిరు దొడ్డి

వాహనదారులు తప్పనిసరిగా సంబంధిత పత్రాలను ఉంచి వాహనం నడపాలని ఎస్ఐ గంగరాజు అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని గురువారం అక్బరుపేట భూంపల్లి ఎస్సై గంగరాజు తమ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని వాహనదారులకు హెచ్చరించారు. వాహనాల తనికీలో బాగంగా ఏఎస్ఐ బాల మల్లేశం, సిబ్బంది రాజిరెడ్డి, సాయికృష్ణ ఉన్నారు.

లచ్చపేటలో ఇంటింటికి తెలుగుదేశం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టిడిపి సీనియర్ నాయకులు ఆకుల రాములు తెలిపారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాలు, మెదక్ పార్లమెంట్ అబ్జర్వర్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇల్లెందుల రమేష్ పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ర్యాకం రవీందర్,రాగుల శంకర్ గౌడ్, మచ్చ గణేష్, జహంగీర్, ఎల్లయ్య పలువురున్నారు.

రెండో రోజు కొనసాగిన ఇంటర్ పరీక్షలు



నవ తెలంగాణ -దుబ్బాక

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రెండో రోజు ప్రశాంతంగా కొనసాగాయి. దుబ్బాకలోని మూడు పరీక్ష కేంద్రాలైన ప్రభుత్వ జూనియర్,వాగ్దేవి,ఎస్ ఆర్ జూనియర్ కళాశాలల్లో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు కొనసాగాయి.గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో 171 మందికి నలుగురు,ఎస్ ఆర్ లో 331 మందికి 20 మంది, వాగ్దేవి జూనియర్ కళాశాలలో 168 మందికి 10 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

వీర హనుమాన్ ఆలయానికి విరాళం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామంలో గల వీరా హనుమాన్ దేవాలయాన్ని మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీర హనుమాన్ ఆలయం అభివృద్ధిలో భాగంగా ఆలయ కమిటీ బృందం సమక్షంలో రూ.51,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో నాచారం దేవాలయాల చైర్మన్ హరి పంతులు, లక్ష్మణ్ గుప్త, పీఏసీఏస్ డైరెక్టర్ తలకొక్కుల రాములు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉప్పరి నర్సింగరావు తదితరులున్నారు.

ఘనంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో శివ పంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. గురువారం ఆలయ ప్రదక్షణ, గురు ప్రార్థన, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, గోపూజ, యాగశాల ప్రవేశం, తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్త బృందం, రుత్వికులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలి

ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ అన్నారు. గురువారం నారాయణరావుపేట గ్రామ పంచాయతీలో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారుల వారు సాధించిన ప్రగతి నివేదిక వివరాలను వెల్లడించారు. అనంతరం వైస్ ఎంపీపీ సంతోష్ సర్పంచులు ముఖ్యమైన శాఖ అయిన రెవెన్యూ అధికారులు గైర్హాజరు కావడం ఎంతవరకు సమంజసమని అన్నారు గతంలో కూడా ఇదేవిధంగా సభ మర్యాదలను పాటించలేదన్నారు ఎమ్మార్వో ఆర్ఐయులకు ఇసుక ట్రాక్టర్ పై ఉన్న శ్రద్ధ సమావేశంపై లేదన్నారు గతంలో సభలో చేసిన తీర్మానాలు అధికారుల వద్ద ఎలాంటి సమాచారం లేదన్నారు. అధికారులు పేరుకు మాత్రమే మామ అనేలాగా పనితీరు ఉందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో కొన్ని గ్రామాలలో చాపకింద నీరు లాగా యువత డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. బస్సు సమయానికి రాక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని అన్నారు. సర్వసభ్య సమావేశం సమాచారం ముందస్తు ఇవ్వలేదని ప్రజాప్రతినిధులు ఎంపీడీవో మురళీధర్ శర్మ పై మండిపడ్డారు. మండలంలో అసమర్థత పరిపాలన సాగుతుందని పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ రవీందర్‌కు నోటీసు

పత్రికా ముఖంగా ఉప సర్పంచ్ వివరణ



నవతెలంగాణ - చిన్నకోడూరు

గ్రామ పంచాయతీకి సంబంధించిన చెక్కులపై సంతకాలు చేయకపోవడానికి గల కారణాలను లిఖితపూర్వకంగా తెలపాలని, లేకుంటే పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు చేపడతామని చెర్లంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ జెల్ల రవీందర్ యాదవ్‌కు చిన్నకోడూరు ఎంపీఓ సోమిరెడ్డి నోటీసు జారీ చేశారు. ఈ విషయమై చెర్లంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ జెల్ల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తీర్మానం చేయకుండా, రశీదులు చూపని చెక్కులలో సంతకాలు చేయమని కోరడం అన్యాయం, అవినీతి అని అన్నారు. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ కి సంబంధించిన ఏ ఒక్క చెక్కు కూడా నేను ఆపలేదన్నారు. 2022 జూలై 21న గ్రామ పంచాయతీ బిల్స్ కి సంబంధించిన నోట్ ఫైల్ నాకు పంపడం జరిగిందని, ఆ బిల్లులకు సంబంధించిన రశీదులు చూపిస్తే నేను అట్టి నోట్ ఫైల్ పై సంతకం పెడుతా అని పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కు చెప్పడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు నాకు ఎలాంటి బిల్స్ చూపించలేదనీ, 2023 ఫిబ్రవరి 10న మా గ్రామానికి సంబంధించిన ఎంజిఎన్ఆర్జిఎస్ 2021-2022 సంవత్సరం కి సంబంధించిన నిధులు రూ.15 లక్షల రూపాయలు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భర్త రాజబోయిన శ్రీనివాస్ ఎలాంటి తీర్మానం లేకుండా చెక్ డ్రా చేసినారు అనీ ఎంపిఓ సోమిరెడ్డికి ఫిర్యాదు చేసినా, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చాలా విడ్డురంగా వుందని వివరించారు. కక్ష సాధింపు చర్యలో భాగంగానే ఇలాంటి చర్యలు చేపడుతున్నారనీ, ఎవరు ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా న్యాయ బద్దంగా పోరాడుతాననీ మీడియా ద్వారా తెలియ జేస్తున్నానన్నారు.

దుబ్బాకలో ఏకమైన మాజీ ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-దుబ్బాక

ఇప్పుడున్న లీడర్లు తమకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని,పార్టీ కార్యక్రమాల్లో సైతం తమను దూరం పెడుతున్నారని దుబ్బాక మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో సుమారు వంద మందికి పైగా సమావేశమయ్యారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు తమను స్క్రాప్ కింద లెక్కగట్టడం పట్ల ఆ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తామంతా ఏకమై ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.ఏఎంసి, పిఏసిఎస్,ఆత్మ కమిటీ చైర్మన్ పదవులను దుబ్బాక వారికి కాకుండా ఇతర మండలాల వారికివ్వడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామన్నారు.రాబోవు రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటిస్తామన్నారు.మాజీ ప్రజా ప్రతినిధులు శ్రీరామ్ రవీందర్,అంబ్యాద సిద్ధిరాములు, సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి,బాబురావు,భూపతిరెడ్డి,ఇస్తారిగల్ల చంద్రయ్య,కామోజీ భాస్కర్,ఆకుల రాములు,అధికం బాలకిషన్ గౌడ్,మంద శ్రీనివాస్,అర్జున్ రెడ్డి,దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,అబ్బుల యాద గౌడ్,పలువురు నాయకులు పాల్గొన్నారు.





నవవధువుకు పుస్తె మట్టెలు అందజేత

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన ముంద్రాతి శ్యామల, దివగంత శ్రీను కుమార్తె పావని వివాహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్ మమత దంపతుల ఆధ్వర్యంలో గురువారం నవ వధువు పావని వివాహానికి పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. చీరె సారే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్, కొడకండ్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్, రాజు, నవీన్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సిద్దిపేట: అలయన్స్ క్లబ్స్, సాయి మాత క్లబ్, శ్రీరామ క్లబ్ ఆధ్వర్యంల కొండ రవిందర్ లక్ష్మీల సహకారంతో కేసీఆర్ నగర్ లోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన నందిని పెళ్లి నిమిత్తం పుస్తె, మట్టలు, పసుపు, కుంకుమ, గాజులు, పెళ్లి చేరే, బియ్యం అందించినట్లు అలయన్స్ క్లబ్ తెలంగాణ కోఆర్డినేటర్ ఆత్మరాములు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ దాత విజయ, బాలచంద్రం, పెద్ది రామచంద్రం వెంకటలక్ష్మి దంపతుల సహకారంతో కిరాణా భోజన సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్ది వైకుంఠం, సోమ వనజ, బాలాచంద్రం, కొండ వెంకటేశం, పెద్ది రామచంద్రం, వెంకట్ లక్ష్మి , సాయి మాత క్లబ్ అధ్యక్షులు హైమావతి, దాతలు కొండ రవీందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలని 24న పట్టణ బంద్

జేఏసీ, అఖిలపక్ష నాయకుల పిలుపు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న జరిగే చేర్యాల పట్టణ బంద్ ను జయప్రదం చేయాలని జేఏసీ, అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్ లో గురువారం జేఏసీ,అఖిలపక్ష నాయకుల సమావేశం నిర్వహించి, పట్టణ బంద్ ను నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ మాట్లాడుతూ పట్టణ భౌగోళిక ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని పన్నులు వసూలు చేయాలని, అనాలోచిత నిర్ణయాలతో సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపి పేద ప్రజల నుండి ముక్కు పిండి పన్నులు వసూలు చేయడం ప్రజా వ్యతిరేక చర్య అని అన్నారు. ఇంటి యజమానులకు మున్సిపాలిటీ నుండి పన్నులు చెల్లించాలని డిమాండ్ నోటీసులు పంపిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సబాబు కాదన్నారు. ట్రేడ్ లైసెన్సులు పెంచే విధానాన్ని విరమించుకుని పాత పద్ధతిలోనే వసూలు చేయాలని పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన కౌన్సిలర్లు ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పన్నులు పెంచే నిర్ణయాన్ని విరమించుకుని పాత పద్ధతిలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 24న జరిగే పట్టణ బంద్ కు వ్యాపార, వర్తక వాణిజ్య సంస్థలు సహకరించాలని కోరారు. జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తడక లింగం, మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షుడు బద్దిపడగ నర్సింహారెడ్డి, అఖిలపక్ష జేఏసీ నాయకులు ఈరి భూమయ్య, పిల్లి జాషువా, రాళ్లబండి నాగరాజు, గూడ రాజిరెడ్డి, బండకింది అరుణ్ కుమార్, బోయిని మల్లేశం, ఉడుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణా చేస్తున్న లారీ పట్టివేత



నవ తెలంగాణ మిరు దొడ్డి

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామం వద్ద పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు ఇసుక లారీని పట్టుకోవడం జరిగిందని ఎస్సై శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా అనుమతి లేకుండా ఇసుక, మట్టిని తరలిస్తే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని మైనింగ్ అధికారులకు అప్పగించడం జరుగుతుందని ఎస్ఐ శ్రీధర్ గౌడ్ వెల్లడించారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. వ్యాపారులు ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యవహరించుకోవాలని సూచించారు.

అంధత్వ నిర్మూలన కోసం కంటి వెలుగు



నవ తెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రజలందరూ చక్కనైన కంటిచూపుతో అందరితో నిర్మూలనకే కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించడం జరిగిందని జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, సర్పంచ్ వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మెరుగైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో ఉచితంగా గ్రామాలలో శిబిరాలు నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లద్దాలు మందులు అందించడం జరుగుతుందని, సమస్య ఎక్కువ ఉన్నవారిని జిల్లా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఆరోగ్య సూచీలో తెలంగాణ రాష్ట్ర మూడస్థానంలో ఉందని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన వైద్య సౌకర్యాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పల్లె వెలుగు కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని, 18 సంవత్సరాలు పైబడి వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ రూప నర్సింలు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంతోష్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల పీస్ సంస్థ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మహేంద్ర ట్రాక్టర్స్ కంపెనీ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ నాబార్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముంబై హెడ్ ఆఫీస్ నుండి మనోజ్ డాల్వి సేల్స్ మేనేజర్ మరియు నాబార్డ్ బ్యాంక్ సంగారెడ్డి , సిసిల్ డీడీఎం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహేంద్ర కంపెనీ వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. ముఖ్యంగా కూరగాయలు పండ్లు తోటల పెంపకంలో సాంకేతిక పరిజ్ఞానము పెంపొందించుకోవాలని వివరించారు. మహేంద్ర కంపెనీ ద్వారా రైతులకు ఫామ్ ఇక్విమెంట్స్ మహిళలకు కూడా వ్యవసాయ పరికరాలను వినియోగించే మాదిరిగా పనిముట్లు ఉన్నాయని తెలిపారు. జగదేవపూర్ వ్యాప్తంగా కొంతమంది రైతులతో తరగతులు అమలు చేస్తామని వివరించారు. రైతు ఉత్పత్తిదారుల కంపెనీలకు నాబార్డ్ బ్యాంకు పెద్ద ఎత్తున సహకారాన్ని అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మహేంద్ర కంపెనీ పాండా పాల్గొని పి ఎఫ్ ఓ లకు అన్ని రకాలు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ సంస్థ డైరెక్టర్ నిమ్మయ్య , జగదేవపూర్, మాందాపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీలకు వాటా దారులు,బోర్డు మెంబర్స్, పీ ఎఫ్ ఓ చైర్మన్లు శోభారాణి, నాగమణి,పద్మవెంకటలక్ష్మి వాటర్షెడ్ సిబ్బంది వినయ్, మహేష్ , ముత్యం, మచ్చ బాబు పాల్గొన్నారు.

వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం గ్రామం రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామికి కిరాణా వర్తక సంఘం కార్యాలయంలో శాలువా కప్పి ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ వంగపల్లి అంజనేయస్వామి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొంటూ ప్రజలను భక్తి మార్గం వైపు మళ్లీ విధంగా కృషి చేస్తున్నారని ప్రతి మంగళవారం రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు అన్నదానం చేయడం గొప్ప విషయమని గజ్వేల్ రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాలు గోటితో వడ్లను వలిచే కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, రజిత గౌడ్, రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ది బిక్షపతి, సెక్రెటరీ మెట్ రాములు, కాపర్తి వైకుంఠం, మర్యాల శ్రీనివాస్, యాదగిరి, తోట బిక్షపతి, శ్రీహరి, దొంతుల సత్యనారాయణ, నోముల మహేందర్,సాయి, ఆర్యవైశ్య సంఘం మహిళ విభాగం, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు పనులు శరవేగంగా పూర్తి

మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవ తెలంగాణ- గజ్వేల్

ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు జిల్లా మంత్రి హరీష్ రావు చొరవతో రింగురోడ్ పనులన్నీ శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు. గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో గల పిడ్ చేడ్ రోడ్డు బయ్యారం రింగ్ వద్ద హెచ్ఎండి ఏ ద్వారా హరితహారంతో వివిధ రకాల చెట్లను నాటే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారం లేదా చివరి వారం వరకు పనులు పూర్తి కావస్తున్నాయని ఆయన అన్నారు. రూ.250 కోట్లతో నిర్మించిన 23 కిలోమీటర్ల రింగ్ రోడ్డు పూర్తయితే గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పూర్తిస్థాయిలో దొరుకుతుందని అన్నారు. మంత్రి హరీష్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంతి జీవన్ పాటిల్ ప్రత్యేక దృష్టి పెట్టి పనులు పరిశీలిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా మంచి మొక్కలను రోడ్డుపై నాటాలని ఆయన సూచించారు. సంబంధిత కాంట్రాక్టర్ తో ఆయన చర్చించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రమణారెడ్డి, చంద్రారెడ్డి, కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ తీగుళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చందాపూర్‌లో అంబలి కార్యక్రమం ప్రారంభం



నవతెలంగణ-తొగుట

ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల చదువు కోసం కృషి చేస్తున్నారని సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. గురువారం మండలంలోని చందాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అంబలి కార్యక్రమాన్ని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నరసింహులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర్ చొర వతో పాఠశాలలో అంబలి కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. అంబలిలో ఎన్నో పోషకాలు ఉన్నాయని, వాటితో ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దే శ్వర్ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తూనే మరో వైపు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుని సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, పాఠశాల ఉపా ధ్యాయులు సతీష్, రుక్ముద్దీన్, గంగ, అంజనేయు లు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదిక వైద్య విధానాలను అలవాటు చేసుకోవాలి



- నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ఆయుర్వేదిక వైద్య విధానాలను అలవాటు తీసుకోవాలని ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని రాఘవపూర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో చిన్న గుండవెల్లి ఆయుర్వేదిక్ వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఆయుష్ స్కూల్ హెల్త్ ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులకు మెడిసిన్ కిట్ మరియు న్యూట్రిషన్ పౌష్టికాహారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆయుర్వేదిక సంబంధించిన పౌష్టికాహారం తీసుకొని వాటి విధానాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బయట దొరికే రసాయనిక మందులు వాడడం వల్ల రోగాల బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి ఆయుర్వేదిక ఆహారంలో మంచి బలమైన పోషకాలు లభిస్తాయని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ గౌతమి ప్రియ, ఫార్మసిస్ట్ రమేష్ ,జ్యోతి, ఎస్ ఎన్ ఓ స్వామి, ఎస్ ఓ కవిత, ఉప సర్పంచ్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

నవ తెలంగాణ - సిద్దిపేట

పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా ఇందిరమ్మ కాలనీ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఇన్ని వాళులర్పించారు. వాసవీ క్లబ్ రీజియన్- 7 సెక్రటరీ మంకాల శ్రీనివాస్, అధ్యక్షుడు బెజగం రాజు, కార్యదర్శి బెజగం కృష్ణమూర్తి , కోశాధికారి మనోజ్ కుమార్, కొత్తూరు బాలరాజు, సిద్దిపేట ఆర్యవైశ్య భవన్ అధ్యక్షుడు గట్టు రవీందర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌కి చెందిన శ్రీరాముల లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు ఎగురి రవీందర్ రెడ్డి, పొన్నాల అశోక్, రాజు, సుమంత్, వాసు, అజయ్, సుభాష్ నగర్ యువత, మహిళలు, కాలనీ వాసులు తదితరులున్నారు.

పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతుల అందజేత

నవతెలంగాణ-దుబ్బాక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని దుబ్బాక పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఈ నెల 8 నుండి 14 వరకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళలకు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూమి రెడ్డి, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మెప్మా సి ఓ రేణుక,మున్సిపల్ ఆర్ పి లు, మహిళా సంఘాల లీడర్లు,ఓబి లు ఉన్నారు.

సీతారాం దేవాలయానికి మైక్‌సెట్ అందజేత

నవ తెలంగాణ-మిరు దొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలో స్థానిక శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి మండల కేంద్రానికి చెందిన సంపత్ కుమార్ (కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి) అడగగానే మైక్ సెట్ అందించారు. దేవాలయ కమిటీ తరపున మిరుదొడ్డి గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, సుధాకర్, రాజిరెడ్డి పాల్గొన్నారు

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఐఈఓ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ రోజు జరిగిన ఇంటర్ పరీక్షలను డీఐఈఓ సూర్య ప్రకాష్ తనిఖీ చేశారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు 180మందికి గాను 179 మంది హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షకు గంట ముందే సెంటర్ కు చేరుకోవాలన్నారు. హాల్ టికెట్ లేని విద్యార్థులను పరీక్షా కేంద్రానికి అనుమతించమన్నారు.

కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

కాలేజీకి సంబంధించి మౌలిక సదుపాయాలు లేవని, ఫీజులు కట్టని విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన మాస్టర్ మైండ్స్ జూనియర్ జూనియర్ కాలేజ్ గుర్తింపుని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజులు కట్టలేక కొంతమంది విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యారని, కాలేజీ యాజమాన్యం కనీసం ఫోన్ చేసినా కానీ స్పందించడం లేదన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాలేజ్ గుర్తింపుని రద్దు చేయాలని కోరారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు

నవతెలంగాణ-దుబ్బాక

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని, విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పొందాలంటే ఓ ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 'ఒత్తిడినెలా జయించాలి' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ మాట్లాడుతూ పరీక్షల వేళ సామాజిక మాధ్యమాలు,స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి స్వాతి, ఉపాధ్యాయ బృందం పలువురున్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న కోఆప్షన్ సభ్యులు పర్వేజ్

నవ తెలంగాణ రాయపోల్



రాయపోల్ మండల్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ పర్వేజ్ వారి తండ్రి మహమ్మద్ అలిమొద్దీన్ జ్ఞాపకార్థం మంతూర్ గ్రామంలో వాలీబాల్ క్రీడా ప్రాంగణంలో హైమాస్ట్ లైట్లు, గ్రామపంచాయతీ కంటి వెలుగు ఆరోగ్య సిబ్బందికి క్లాసులు ప్లేట్స్ జగ్గులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ యువకుల కొరకు మేరకు క్రీడాకారులు ప్రోత్సహించాలని లైట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే కంటి వెలుగు ఆరోగ్య శిబిరానికి గ్రామ పంచాయతీ సిబ్బందికి భోజనాలకు ఇబ్బంది కావద్దని ప్లేట్స్, జగ్గులు, గ్లాసులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని వైకుంఠధామాలు





- **పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు**
- **పట్టించుకోవాలని మండల ప్రజలు వేడుకోలు**

నవతెలంగాణ- నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైకుంఠధామాల పథకం దేశంలో ఎక్కడా ప్రవేశపెట్టలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. వైకుంఠధామాలను ప్రతి గ్రామంలో కట్టించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమిలేని నిరుపేదలు ఎందరో ఉన్నారని వారు చనిపోతే దహన సంస్కారాలు చేయడానికి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని గ్రామాలలో వైకుంఠధామాలు ప్రారంభానికి నోచుకోలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు అధికారులు గానీ ఇటు ప్రజాప్రతినిధులు గాని వైకుంఠ దామాలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వైకుంఠధామాలను కట్టించాలని కలెక్టర్లు సర్పంచులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ మండలంలో కొందరు సర్పంచులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. సర్పంచులను సదరు కాం ట్రాక్టర్లను వివరణ కోరగా చేసిన పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. పుస్తెల తాడులు, బంగారాన్ని అమ్ముకొని పనులు చేపించినప్పటికీ ప్రభుత్వము బిల్లులను చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వైకుంఠధామాలను పూర్తిచేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

యూనియన్ బ్యాంకు సేవల్ని వినియోగించుకోవాలి

నవ తెలంగాణ- దుబ్బాక

యూనియన్ బ్యాంకు సేవల్ని వినియోగించుకోవాలని దుబ్బాక బ్రాంచ్ మేనేజర్ ఆర్.మనోజ్ కోరారు. దుబ్బాక యూనియన్ బ్యాంక్ శాఖలో ఫిక్స్ డిపాజిట్ లపై మూడేళ్ల కాలపరిమితికి గాను 7.3 శాతం వడ్డీ, బంగారంపై రుణాలు నూతన గృహ రుణాలు, లాకర్ సదుపాయాలు ఉన్నాయన్నారు.18 ఏళ్ళ లోపు బాల,బాలికలకు వెయ్యి రూపాయలతో కొత్తగా అకౌంట్ తెరిస్తే భవిష్యత్తులో వారికి ఎడ్యుకేషన్ లోన్ పై (0.25 శాతం రేట్ అఫ్ ఇంట్రెస్ట్ డిస్కౌంట్) సదుపాయం ఉంటుందన్నారు.10 ఏళ్లలోపు బాల బాలికలకు ఒక గార్డియన్‌తో కలిసి కొత్త అకౌంట్ తెరవచ్చన్నారు. వీరికి ఏటీఎం కార్డు సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. ప్రతినెలా రూ.500లతో మొదలు ఎంతైనా రికరింగ్ డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్‌డీఉన్నంతకాలం వీరికి రూ.2 లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. మరిన్ని వివరాల కోసం దుబ్బాక యూనియన్ బ్యాంకులో సంప్రదించాలని మేనేజర్ మనోజ్ సూచించారు.

మహిళలు బాలికలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

జిల్లాలో మహిళలు బాలికలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు అందిస్తుందని సిద్దిపేట సీపీ ఎన్.శ్వేత అన్నారు. గురువారం సీపీ ఆఫీస్ లో స్వార్డ్, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్ల అధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు వారికి స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. మహిళల రక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం స్నేహిత ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులు మహిళలు ఎవరైనా లైంగిక ఇబ్బందులకు గురైనప్పుడు తప్పకుండా వాళ్లకి స్నేహిత సపోర్ట్ సహాయం అందిస్తుందన్నారు. అనంతరం స్వార్డ్ స్వచ్ఛంద సంస్థ సీఈవో శివకుమారి మాట్లాడుతూ సీపీ సహకారంతో జిల్లాలో స్నేహిత సపోర్ట్ సెంటర్ ని ఏర్పాటు చేసుకున్నామని, స్త్రీలు, బాలికలు ఎదుర్కుంటున్న వివిధ రకాల హింసల నుండి రక్షణ కల్పించడానికి స్నేహిత సపోర్ట్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అందరు ఉపయోగించుకోవాలిని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. దుర్గా తదితరులు పాల్గొన్నారు.

రామస్వామి కుటుంబానికి అండగా ఉంటాం

నవతెలంగాణ-తొగుట

విద్యుత్ షాక్ గురై రైతు అకాల మరణం చెందిన రామస్వామి కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని ఎల్‌బంజేరుపల్లి గ్రామానికి చెందిన పిట్ల రామస్వామి (35) పొలం వద్దకు వెళ్లి విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గురువారం మృతుని పార్థివ దేహాన్ని దర్శించి నివాళ్లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రైతు బీమా ద్వారా కుటుంబానికి రూ.5 లక్షల పరి హారం అందుతుందని తెలిపారు. మండల ఎంపిటిసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింహులు,చెప్యాల మాజీ సర్పంచ్ గన్నమనేని మోహన్ రావు,పిఏసీఎస్ డైరె క్టర్ అల్వాల కృష్ణ గౌడ్,నాయకులు రమేష్,స్వామి, బండారు స్వామి,పిట్ల వెంకటేష్,భాస్కర్,గణేష్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

పుస్తె మెట్టెల పంపిణీ

నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కాకి రమ-శ్రీనివాస్ సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన మౌనిక వివాహ సందర్భంగా పుస్తె మట్టెలు, చీర అందించినట్లు క్లబ్ రీజియన్7 సెక్రటరీ మంకాళ శ్రీనివాస్ తెలిపారు. అంతకుముందు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన, ఆంధ్ర రాష్ట్ర సాధకుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. చీకోటి రాణి-లింగేశ్వర్ సహకారంతో లాస్య వివాహ సందర్భంగా పుస్తె మట్టెలు, చీర అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిల్వర్ స్టార్ కేసీజిఎఫ్ అయిత రత్నాకర్ , వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, అర్వపల్లి హరికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, కోశాధికారులు బూరుగు వేణుగోపాల్ , తిమ్మిశెట్టి విజయలక్ష్మి , పీఆర్వోలు అయిత శంకర్, మంకాల సంతోష్, మాంకాల సుప్రియ, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, తిమ్మిశెట్టి వీరేశం, ఉప్పల రమేష్, కొత్తూరు బాలరాజు , దిలీప్ ,రజిత , నరేందర్ పాల్గొన్నారు.

ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు

నవ తెలంగాణ కొండపాక

సకల దేవతల ఆరాధనతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ప్రముఖ విగ్రహ ప్రతిష్ట చార్యులు కొత్తపల్లి శంకరాచార్యులు అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో శ్రీ పరమేశ్వర, నందీశ్వర, సంతాన నాగేంద్ర స్వామి సమేత నవగ్రహ విగ్రహ ప్రతిష్ట , మహా శక్తి యాగం, చండీయాగం కార్యక్రమాలను గురువారం వేదక్తంగా వేద బ్రాహ్మణుల మంత్రోచనాల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ప్రారంభమైన ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించడానికి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘనంగా చేశారు. శనివారం ఉదయం 7:47 గంటలకు పలు దేవత నవగ్రహాలను ప్రతిష్టించనున్నట్లు గ్రామ సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య తెలిపారు. గురువారం జరిగిన పూజా కార్యక్రమాల్లో స్థానిక ఎంపీటీసీ రాష్ట్ర రైతుబంధు సమితి కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగుతో వృద్ధుల కండ్లల్లో వెలుగులు నిండుతున్నాయని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండల కేంద్రంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణు గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు భారతదేశవ్యాప్తంగా అందించేందుకు సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని తెలిపారు. కార్యక్రమంలో రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతి రెడ్డి ఉప సర్పంచ్ పోతరాజు మధు మాజీ జెడ్పిటిసి నాచగాని పద్మ వెంకట్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నపత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-బెజ్జంకి

టీఎస్ పీ ఎస్ సీ ప్రశ్న పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలని ఏఐవైఎఫ్ మండలాధ్యక్షుడు దొంతరవేణి మహేశ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాల కోసం పరితపిస్తుంటే నిరుద్యోగుల జీవితాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందన్నారు. టీఎస్ పీ ఎస్ సీ ప్రశ్న పత్రాల లీకేజీపై విచారణకు ప్రభుత్వం సిట్ ను అదేశించడం సరికాదని సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



దేశపతి శ్రీనివాస్‌కు నేతల శుభాకాంక్షలు

నవతెలంగాణ-జిన్నారం

ఎమ్మెల్సీగా దేశపతి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పుంస్కరించుకొని బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్ బృందం గురువారం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడాల భాస్కర్‌లతో కలిసి ప్రత్యేకంగా దేశపతి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చాలు అందించి ఆత్మీయత అభినందనలతో పలకరించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం



ఝరాసంగం పిఏసిఎస్ ద్వారా రైతులకు ట్రాక్టర్స్ లోన్స్, మేకల లోన్, డైలీ లోన్స్, కోళ్ల ఫారం లోన్, భూమి అభివృద్ధి లోన్, విత్తనాలు, ఎరువులు, శనగలు కొనుగోలు కేంద్రం లాంటి అన్ని రకాల సేవలు అందిస్తు న్నందున లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని డిసిసిబి బ్యాంకు ఆవరణలో లబ్ధిదారులకు ట్రాక్టర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45.50 లక్షలు రుణాలు తీసుకున్న లబ్ధిదారులు సమయం లోపల వాయిదాలు చెల్లించగలరని రైతులకు సూచించారు.ఈ కార్యక మంలో పిఏసిఎస్ ఝరాసంగం చైర్మన్ మొహమ్మద్ గౌసోద్దీన్,డిసిసి బ్యాంక్ మేనేజర్ కే.వెంకటేశం,సీఈవో ని సార్ అహ్మద్, గ్రామ సర్పంచ్ జగదీశ్వర్ ఎంపీటీసీ విజేందర్ రెడ్డి నాయకులు ,సంగన్న పటేల్, నర్సింలు పటేల్ డైరెక్టర్ మొహమ్మద్ సోహెల్, సొసైటీ సిబ్బంది రమేష్ చారి, షేక్ సులేమాన్, నవీన్ కుమార్, లబ్ధిదారులు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల విద్యార్థినికి రజత పథకం

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని బుదేరా వద్ద గల సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆగసర నందినికి రజత పతకం లభించింది. మహిళల హార్డిల్స్ 100 మీటర్ల విభాగం లో ఆమెకు ఈ గౌరవం దక్కిందని ప్రిన్సిపాల్ అరిఫా తెహసిన్ ఆరా తెలిపారు.

మండలంలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సర తెలుగు, సంస్కృతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. హద్నూర్ కాలేజీలో 208 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా.. 25 విద్యార్థులు గైరాజరయ్యారు. అలాగే న్యాల్‌కల్ కాలేజీలో 279 విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 5 మంది విద్యార్థులు గైరాజరయ్యారని సంబంధిత అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో డిపార్ట్మెంట్ ఆఫీసర్ కిరణ్జి, అఖిల్‌లు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు. చీఫ్‌సూపరింటెడెంట్ అశోక్, ముజీబుల్ల, మాస్ కాపీయింగ్ రాయకుండా కట్టుదిట్టంగా పరీక్షలు జరుగుతున్నా యని పేర్కొన్నారు పరీక్షల కేంద్రాల వద్ద హద్నూర్ పోలీసులు పటిష్ట భద్రత చేపట్టారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని పశువుల సంత మార్కెట్ యార్డులో గుర్తుతెలియని మగ మృతదేహం లభించినట్లు పట్టణ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు 60 నుంచి 65 ఏండ్ల మధ్య ఉంటాడని తెలిపారు. తెల్లని గడ్డం, చేతికి వాచ్‌తో పాటు టీ షర్టు జాకెట్ ధరించి ఉన్నాడన్నారు. అయితే మృతుడు గత వారం రోజులుగా స్థానిక ఫ్రూట్ మార్కెట్‌లో భిక్షాటన చేసేవాడని.. అనారోగ్యంతో మార్కెట్ షట్టర్ల వద్ద పండుకునేవాడని స్థానికులు తెలిపారు. మృతుడు 60 నుండి 65 సంవత్సరాల వయసు గల వృద్ధుడిగా గుర్తించామన్నారు మృతదేహాన్ని స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో భద్రపరిచామని.. ఎవరైనా గుర్తిస్తే తక్షణమే జహీరాబాద్ పోలీసులకు సంప్రదించాలన్నారు.

రామచంద్రతాండాలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట్ మండలంలోని రామచంద్రతాండా గ్రామంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి గురువారం ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ విధానాన్ని, కంటి పరీక్షలు నిర్వహించే పద్ధతిని జెడ్పీటీసీ పరిశీలించి.. పలువురికి కండ్లద్దాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాశ్వత అంధత్వ నిర్మూలన కోసం సీఎం కేసీఆర్ ఈ బృహత్కర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులు, అవసరమున్న వారికి కండ్లద్దాలను కూడా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్ సిహెచ్‌ఓ ఏకనాథం, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, హెచ్ ఎస్ గీత. ఎంపీహెచ్‌ఏ రాములు. ఏఎన్ఎంలు మంజుల, బాలమని, ఉపసర్పంచ్ మారుతి, ఎంపీటీసీ తనయుడు గోపి, సర్పంచ్ అన్న మున్యానాయక్, మొదలుకుంటా తండా సర్పంచ్ తనయుడు గోవింద్, బీఆర్ఎస్ నాయకులు అజయ్, రవి, శంకర్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వారోత్సవాలు



నవతెలంగాణ-సదాశివపేట

పట్టణంలోని బసవ సేవాసదన్‌లో 11, 13 వార్డుల్లో మహంకాళి సమైక్య సదాశివపేట వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు సతీమణి పులిమామిడి మమత హాజరై మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కానీ నేటికీ గ్రామీణ ప్రాంత మహిళలు విద్యకు దూరంగా ఉంటున్నారని.. అది సరికాదన్నారు. ప్రతీ ఒక్కరూ విద్యన భ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న కుట్టు మిషన్ల శిక్షణా, మగ్గం వర్క్స్ నేర్చుకుని స్వయం ఉపాధి పొందాలన్నారు. అనంతరం పీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలందరికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి, మెప్మా డిపార్ట్మెంట్ సీ.ఓ రామాదేవి, టీ.ల్.ఫ్ అధ్య కురాలు కల్పన, కార్యదర్శి వరలక్ష్మి, కోశాధికారి పద్మ, మహంకాళి సమైక్యా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి కవిత, కోషాధికారి అరుణ పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ బోర్డులో ప్రక్షాళన జరగాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోన్న టీఎస్‌పీఎస్సీ బోర్డును వెంటనే ప్రక్షాళన చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) వెబ్ సైట్ హ్యాకింగ్ మరియు లీకేజీపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఐబీ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. హ్యాకింగ్, లీకేజీకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని.. వెబ్సైట్ హ్యాక్ కావడంపై అనేక సందేహాలు ఉన్నాయన్నారు. టీఎస్పీఎస్సీ అధికారుల ప్రమేయం లేకుండా ప్రశ్న పత్రాలు లీక్ అయ్యే అవకాశం లేదని ఆరోపించారు. ఎన్నో నోటిఫికేషన్లు, ఉద్యోగ పరీక్షల కోసం రాష్ట్రంలో లక్షలాది మంది ఏండ్ల తరబడి నుంచి ఎదురుచూస్తున్నారని.. ఈ అభ్యర్థులకు పేపర్ లీకేజీ ఘటనతో అపనమ్మకం ఏర్పడిందన్నారు. బోర్డ్‌ను తక్షణమే ప్రక్షాళన చేయాలని.. లేని పక్షంలో బోర్డ్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కో-కన్వీనర్ హర్షిత్, రామకృష్ణ, సునీల్, నరేష్, శ్రీకాంత్, ప్రశాంత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం



నవతెలంగాణ-రామయంపేట

వచ్చే ఉగాదికి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు శంకర్ గౌడ్ హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేయాలని మెదక్ క్రాస్ రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఆశ చూపి, ఎమ్మెల్యే నుండి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల వరకు అందరు ఓట్లు వేయించుకున్నారని, ఇండ్ల పంపిణి మాత్రం చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అవకతవకలు లేకుండా, ఉగాదికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి నిమ్మల స్వామి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటిక కార్తీక్, మైనార్టీ అధ్యక్షులు జహీర్, పట్టణ ఉపాధ్యక్షులు వాలిశె సతీష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరం సిద్దరాములు, నాయకులు పోచమ్మ లక్ష్మీనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

అడవి జంతువులతో భయాందోళన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ శివారులో రెండ్రోజులుగా అడవి జంతువులు సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పులి ఆకారంలో ఉన్న ఐనా రాత్రి వేళల్లో వ్యవసాయ పొలాల్లో, గ్రామాలలో కనివి స్తుండడంతో భయపడుతున్నారు. సంబంధిత ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి.. తమను రక్షించాలని కోరుతున్నారు.



ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీకి తరలి రావాలి

నవతెలంగాణ-కొండాపూర్

వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు చట్టబద్ధత కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేయాలని ఇంకా పలు డిమాండ్‌లతో ఏప్రిల్ 5న నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీకి కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గొల్లపల్లిలో గురువారం రైతులు, వ్యవసాయ కార్మికుల సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఛలో ఢిల్లీ మహా ప్రదర్శన జయప్రదం కోరుతూ గ్రామంలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక, శ్రామిక ప్రజలు ఢిల్లీలో తమ గళం వినిపించాన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ.. బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీపై ఏభై వేల కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. కాబట్టి మోడీ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టనున్న ఈ ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మాణిక్ రెడ్డి, నర్సింలు, శంకరయ్య నరసింహారెడ్డి, పాపయ్య, శంకరయ్య ,చంద్రయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-మెదక్‌టౌన్

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి భాను ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి కొన్ని అధికార దాహాల కోసం.. అలాగే రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో డబ్బు కోసం టీఎస్‌పీఎస్సీకి సంబంధించిన పరీక్షా పేపర్‌లను లీక్ చేశాడని ఆరోపించారు. తన పర్సనల్ అధికారి అయిన ప్రవీణ్ ద్వారా ఈ యొక్క పేపర్‌ని లీక్ చేశాడన్నారు. సాధారణంగా జరిగే పబ్లిక్ పరీక్షలని పగడ్బందీగా నిర్వహిస్తున్న ప్రభుత్వం.. కాంపిటేటివ్ ఎగ్జామ్‌కు సంబంధించి ఎగ్జామ్ పేపర్‌ను లీక్ అవ్వడం అనేది తీవ్రమైన అనుమానాలకు దారితీస్తున్నదన్నారు. ఈ రకంగా పేపర్ లీక్ చేయడం తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులందరినీ మోసం చేస్తున్నట్టే అని.. టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏబివిపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి ఉదయ్, కార్యకర్తలు భరత్, అశోక్, సందీప్, రాజు, తదితరులు పాల్గొన్నారు.